# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 180 పేజీలు - 8 శనివారం 24 మే 2025


## కేంద్రానికి భారీగా డివిడెండ్

• 2.69 లక్షల కోట్ల రూపాయలు చెల్లించనున్న ఆర్‌బిఐ

**తొలి అక్షరం/ముంబై, మే 23:** కేంద్రంలోని మోదీ సర్కారుకి ఆర్‌బిఐ భారీగా నజరానా ఇస్తోంది. ఏకంగా కేంద్రనికి రూ. 2.69 లక్షల కోట్ల డివిడెండ్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇవ్వబోతోంది. 2025 ఆర్థిక సంవత్సరానికి గాను ఈ 2.69 లక్షల కోట్ల రూపాయల రికార్డు డివిడెండ్‌ను చెల్లించనుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కేంద్రానికి రూ. 2,68,590.07 కోట్ల మిగులును బదిలీ చేయడానికి శుక్రవారం ఆమోదం తెలిపింది. కాగా, ఇటీవల కేంద్రం ప్రకటించిన యూనియన్ బడ్జెట్‌లో ఆర్‌బీఐ సహా ప్రభుత్వ రంగ బ్యాంకుల డివిడెండ్ల రూపంలో కేంద్ర ఖజానాకు రూ.2.56 లక్షల కోట్లు సమకూరుతాయని కేంద్ర ప్రభుత్వం అంచనా వేసింది. ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అధ్యక్షతన, భారత రిజర్వ్ బ్యాంక్ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ 616వ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

## ఎన్నికలప్పుడే రాజకీయాలు.. అందరినీ కలుపుకుని పోతా...

☛రాష్ట్రాభివృద్ధి కోసం ప్రధానిని కలుస్తూనే ఉంటా..☛కెసిఆర్ తన 40 ఏళ్ల అనుభవాన్ని అభివృద్ధికి కేటాయించాలి

☛నిమ్జ్ భూ బాధితులకు న్యాయం చేస్తాం☛వారికి పరిహారం న్యాయయం చేసే బాధ్యత జగ్గారెడ్డిదే

☛జహీరాబాద్ పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి



**తొలి అక్షరం/సంగారెడ్డి,మే 23:** ఎన్నికలప్పుడే రాజకీయాలు అని.. తర్వాత అందరినీ కలుపుకుని ముందుకెళ్తామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ అభివృద్ధికి నిరంతరం పనిచేస్తామని తెలిపారు. ఎన్నిసార్లయినా ప్రధాని మోదీని కలుస్తామని.. తెలంగాణకు అవసరమైన నిధులు తీసుకొస్తామని వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని ముఖ్యమంత్రి అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం జహీరాబాద్ హుగ్గెల్లిలో బసవేశ్వర విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు. ఆపై కేంద్రీయ విద్యాలయం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ పాల్గొన్నారు. అనంతరం పస్తాపూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. జహీరాబాద్ పారిశ్రామికవాడ భూసేకరణలో అన్యాయం జరిగిందని తన దృష్టికి వచ్చిందన్నారు. భూములు ఇచ్చిన రైతులకు పరిహారం పెంచామని.. జహీరాబాద్ నిమ్జ్‌లో భూములు కోల్పోయిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని... నిమ్జ్‌లో భూములు కోల్పోయిన 5,612 కుటుంబాలకు

వివరాలు 2లో

## ఆపరేషన్ సిందూర్‌తో గట్టి జవాబిచ్చాం

☛ప్రపంచానికి మన సత్తాను చాటగలిగాం☛ఉగ్రవాదాన్ని సహించే ప్రసక్తి లేదు☛ఢిల్లీలో బిఎస్ఎఫ్ కార్యక్రమంలో అమిత్ షా

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, మే 23:** ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్‌కు బుద్ధి చెప్పడమే గాకుండా, భారత సైనిక శక్తి పాటవాన్ని ప్రపంచానికి తెలియ చేశామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారుదేశ రాజధానిలో జరిగిన 22వ బీఎస్ఎఫ్ పదవి పురస్కార కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా 'ఆపరేషన్ సిందూర్'ను ప్రశంసించారు. ఈ ఆపరేషన్‌లో భారత సైన్యం, బీఎస్ఎఫ్, ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు అద్భుతంగా పనిచేశాయని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో ఆపరేషన్ విజయవంతమైందన్నారు. గతంలో పాకిస్థాన్ ఆధ్వర్యంలో జరిగిన దాడులకు ఆయా ప్రభుత్వాలు తగిన సమాధానం ఇవ్వలేదని అమిత్ షా విమర్శించారు. కానీ 2014లో నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పరిస్థితి మారిందన్నారు. ఉగ్రవాద దాడులకు గట్టి సమాధానం ఇవ్వడమే కాదు, భారత్ అంటే ప్రపంచానికి తెలిసేలా చేశామన్నారు. 2014లో బీజేపీ




ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ఉరీలో జరిగిన దాడి దేశాన్ని కలచివేసింది. ఈ దాడిలో భారత సైనికులను ఉగ్రవాదులు దారుణంగా హతమార్చారు. దీనికి సమాధానంగా భారత సైన్యం మొదటిసారిగా శత్రు భూభాగంలోకి చొచ్చుకెళ్లి సర్జికల్ స్ట్రయిక్ నిర్వహించింది. ఈ ఆపరేషన్ ద్వారా పాకిస్థాన్

వివరాలు 2లో

## మళ్లీ జడలు విప్పుతున్న కరోనా

☛ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కేసుల నమోదు ☛అప్రమత్తంగా ఉండాలని వైద్యుల హెచ్చరిక



**తొలి అక్షరం/హైదరాబాద్, మే 23:** యావత్ ప్రపంచాన్నీ వైరస్‌తో వణికించిన కరోనా మహమ్మారి మళ్లీ జడలు విప్పుతోన్న సూచనలు కనిపిస్తున్నాయి. దేశంలో గత నాలు గు రోజులుగా అక్కడక్కడా కరోనా మాట వినిపిస్తున్న సంగతి తెలిసిందే. తెలుగు రాష్ట్రాల్లో కరోనా పాజిటివ్ కేసులు నమోదు అవుతున్నాయి. అయితే, తాజాగా తెలంగాణలో కరోనా కేసు నమోదు నమోదైంది. హైదరాబాద్ కూకట్ పల్లిలో ఒక డాక్టర్‌కు కరోనా పాజిటివ్ నిర్ధారణ అయింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య ఆరోగ్యశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపోతే కడపలో కరోనా పాజిటివ్ కేసు నమోదు అయ్యింది. నంద్యాల జిల్లా చాగల మర్రికి చెందిన 75 ఏళ్ల మహిళ అనారోగ్యంతో రెండు రోజుల క్రితం కడప రిమ్స్‌లో చేరింది. వృద్ధురాలికి తీవ్ర జ్వరం ఉండటంతో అనుమానించిన వైద్యులు

వివరాలు 2లో

## కవిత లేఖపై స్పందించాల్సిన అసవరం లేదు

☛డాడీ..డాటర్ వ్యవహారంతో మాకేం పని

☛కుటుంబ పార్టీలతో దేశానికి నష్టం: కిషన్ రెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్, మే 23:** కెసిఆర్‌కు ఎమ్మెల్సీ కవిత రాసిన లేఖ పూర్తి అంతర్గత విషయం అని.. దానికి అంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం లేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఓ మునిగిపోతున్న నావ అని అన్న ఆయన.. అలాంటి పార్టీలో ఇలాంటి ఘటనలు జరగడం మామూలే అని పేర్కొన్నారు. డాడీ–డాటర్ ఉత్తరం ఓ డ్రామా అని ఎద్దేవా చేశారు. కవిత ఎందుకు ఉత్తరం రాశారు తనకు తెలియదని.. కానీ, కెసిఆర్, కవితల మధ్య మాటలు లేవని ఉత్తరం ద్వారా తెలిసిందని పేర్కొన్నారు. కుటుంబ పార్టీలు దేశానికి ప్రమాదకరమని అన్నారు. కెసిఆర్ సొంతపార్టీ ఎమ్మెల్యేలనే దగ్గరకు రానివ్వరని కిషన్ రెడ్డి తెలిపారు. 14 ఏళ్లు ఎమ్మెల్యేగా ఉన్న తనకే అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని పేర్కొన్నారు. కేంద్రమంత్రి

వివరాలు 2లో



## హెరాల్డ్ కేసులో రేవంత్ పేరు ప్రస్తావన

### - రేవంత్ బండారం బట్టబయలైందన్న కెటిఆర్

**తొలి అక్షరం/హైదరాబాద్, మే 23:** నేషనల్ హెరాల్డ్ కేసులో రేవంత్ రెడ్డి పేరును ఇడి ప్రస్తావించడంతో సిఎం అవినీతి బండారం మొత్తం బయటపడిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు. యంగ్ ఇండియా సంస్థకు విరాళాలు ఇస్తే పదవులు

వివరాలు 2లో



## రూ.200 కోట్లు విలువ చేసే స్థలం కబ్జా

### - జూబ్లీహిల్స్‌లో కూల్చేసి స్వాధీనం చేసుకున్న హైడ్రా

**తొలి అక్షరం/హైదరాబాద్, మే 23:** జూబ్లీహిల్స్‌లో దాదాపు రూ.200 కోట్లు విలువ చేసే రెండెకరాల పార్క్ స్థలాన్ని ఆక్రమణదారుల చెర నుంచి హైడ్రా విడిపించింది. ప్రభుత్వ స్థలాలన్ని కబ్జాచేయడమే గాకుండా తనదే స్థలం అంటూ సుప్రీం దాకా వెళ్లగా కోర్టు దానిని

వివరాలు 2లో

## తెల్ల ఏనుగులా కాళేశ్వరం ప్రాజెక్ట్

☛పునాదులు లేకుండా కట్టిన ఏకైక నిర్మాణం☛కమిషన్ నోటీసులు ఇస్తే విపరీత వ్యాఖ్యలా☛తప్పు చేయకుంటే విచారణ కురావాలి☛బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్



**తొలి అక్షరం/హైదరాబాద్, మే 23:** కాళేశ్వరంలో అక్రమాలు తేల్చేందుకే దేశంలోనే పేరు మోసిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఘోష్ ఆధ్వర్యంలో కమిషన్ వేశామని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ తెలిపారు. తప్పు చేయకుంటే నోటీసులు ఇచ్చినప్పుడు హాజరు కాకుండా అనవసర వాదనలు ఎందుకని అన్నారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్కతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఏ తప్పూ చేయకుంటే నోటీసు ఇవ్వగానే అంత ఉలుకు ఎందుకని ప్రశ్నించారు. నోటీసు ఇవ్వగానే కమిషన్‌ను తప్పుబడుతూ మాట్లాడటం విచారకరమన్న ఉత్తమ్.. ఇందిరగాంధీ లాంటి

వివరాలు 2లో

## అవును నేనే లేఖ రాసా...

- అయినా అది ఎలా లీకయ్యిందన్నదే ప్రశ్న
- కెసిఆర్ దేవుడు...ఆయన చుట్టూ దయ్యాలు ఉన్నాయి
- ఉన్న విషయాలనే లేఖ ద్వారా తెలియ చేశా
- ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు



**తొలి అక్షరం/హైదరాబాద్, మే 23:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు లేఖ రాయడంపై ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు. కేసీఆర్‌కు తాను లేఖ రాశానని చెప్పారు. రెండు వారాల క్రితమే తాను లేఖ రాశానని.. ఆ లేఖ ఎలా లీక్ అయ్యిందో తనకు అర్థం కావడం లేదన్నారు. అమెరికా నుంచి హైదరాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న కవితను మీడియా ప్రతినిధులు లేఖ అంశంపై ప్రశ్నించారు. దీనికి స్పందించిన కవిత.. నిజమే ఆ లేఖ తానే రాశానని స్పష్టం చేశారు. ఇదే సమయంలో కొన్ని సంచలన కామెంట్స్ చేశారామె. నేను కేసీఆర్‌కు లేఖ రాశాను. రెండు వారాల క్రితమే కేసీఆర్‌కు లేఖ రాశాను. నా అభిప్రాయాలను లేఖ ద్వారా తెలియజేశాను. కేసీఆర్‌కు రాసిన లేఖ ఎలా లీక్ అయిందో తెలియడం లేదు. కేసీఆర్ దేవుడు.. కేసీఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయి. కేసీఆర్‌కు నేను రాసిన లేఖ బయటకు వస్తే.. పార్టీలో ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటీ–. కేసీఆరే మా నాయకుడు. కేసీఆర్

వివరాలు 2లో

# ఆపరేషన్ సిందూర్‌తో గట్టి జవాబిచ్చాం

(మొదటి పేజీ తరువాయి)

ఉగ్రవాద శిబిరాలను భారత్ ధ్వంసం చేసింది. ఈ సర్జికల్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా భారత సైన్యం శక్తిని చాటిచెప్పింది. ఉరీ దాడి తర్వాత, 2019లో పుల్వామాలో మరో దాడి జరిగింది. ఈ దాడిలో 40 మంది సీఆర్పీఎఫ్ జవాన్ల ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనకు సమాధానంగా భారత వైమానిక దళం ఎయిర్ స్ట్రయిక్ నిర్వహించి, పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసింది. ఈ ఆపరేషన్ ద్వారా భారత్.. సాయుధ బలగాల సామర్థ్యాన్ని మరోసారి నిరూపించిందన్నారు. పహల్గామ్ దాడి తరవాత తగిన గుణపాఠం చెబుతామని ప్రదాని బీహార్‌లో ప్రకటించారని, అందుకు అనుగుణంగానే ఉగ్ర శిబిరాలపై దాడి చేశామని అన్నారు. కానీ పాక్ మాత్రం జనావాసాలు, విమాన స్థావరాలపై దాడులకు తెగించిందని అన్నారు. వాటిని మన రక్షణ దళాలలు సమర్థంగా తిప్పికొట్టడమే గాకుండా పాక్ కోలుకోలేని విధంగా జవాబిచ్చామని అమిత్ షా అన్నారు.

## రూ.200 కోట్లు విలువ చేసే స్థలం కబ్జా

(మొదటి పేజీ తరువాయి)

తిరస్కరించింది.దీంతో హైడ్రా రంగప్రవేశం చేసి స్థలంలో ఉన్న కట్టడాలను కూల్చేసి దానిని కాపాడింది. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 41 పెద్దమ్మగుడి సమీపంలో నాలాతో పాటు పార్క్ రహదారిని ఆక్రమించి నిర్మించిన భవనాలను హైడ్రా సిబ్బంది శుక్రవారం నేలమట్టం చేసింది. ఇంటిని అద్దెకు తీసుకొని ఆ ఇంటి యజమానికి తెలియకుండా చుట్టూ ఉన్న ప్రభుత్వ, ప్రజా వసరాల కోసం ఉద్దేశించిన స్థలాలను ఆక్రమించిన కబ్జా దారుడు.. హోటల్, హాస్టల్‌కు అద్దెక్కిచ్చి నెలకు రూ.10లక్షలు వసూలు చేస్తున్నాడు. ఈ విషయంపై హైడ్రాకు ఇంటి యజమాని ఫిర్యాదు చేయడంతో స్పందించిన హైడ్రా.. గతంలోనే కిరాయిదారుడికి నోటీసులు ఇచ్చింది. సదరు కిరాయిదారుడు సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. ఆ నిర్మాణాలపై ఎలాంటి హక్కు లేదని.. రోడ్డు, నాలాను ఆక్రమించి భవనాలు ఎలా నిర్మిస్తారని ఆగ్రహం వ్యక్తం చేసింది. నాలాతో పాటు రోడ్డును ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను వెంటనే తొలగించాలని ఆదేశించడంతో హైడ్రా రంగంలోకి దిగింది. దీంతో శుక్రవారం బుల్డోజర్లతో విరుచుకుపడి వాటిని నేలమట్టం చేసింది. ఆ ప్రదేశంలో జీహెచ్‌ఎంసీ చక్కటి పార్క్‌ను ఏర్పాటు– చేయనున్నట్టు– హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. హైడ్రా చర్యలను స్థానికులు అభినందించారు. ప్రభుత్వభూమిని కాపాడారని కొనియాడారు. ఈ కూల్చివేతల సందర్భంగా బందోబస్తు ఏర్పాటు చేశారు.

## కెసిఆర్ కుటుంబంలో కలహాలు అనేది పెద్ద డ్రామా: కోమటిరెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్, మే 23:** ఆర్టిఫిషియల్ లేఖను కూడా సరిగా రాయలేక పోయారని మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి విమర్శించారు. లేఖకు, ఎమ్మెల్సీ కవితకు సంబంధమే లేదని కోమటిరెడ్డి తెలిపారు. బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసింట్ కెటిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు కలిసి కవిత పేరుతో లేఖ రాశారని అన్నారు. కోమటి రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. లెటర్ ఆలోచన ఎలా వచ్చిందో, ఎక్కడ ప్లాన్ వేశారో తనకంతా తెలుసునని చెప్పారు. 20 లేదా 30 సీట్లలోనే బిఆర్‌ఎస్ పోటీ చేస్తుందని, బిఆర్‌ఎస్ వచ్చే ఎన్నికల్లో బిజెపితో కలుస్తుందని జోస్యం చెప్పారు. వందేళ్లయినా కెసిఆర్ కుటుంబం కలిసే ఉంటుందని, కెసిఆర్ కుటుంబంలో కలహాలు అనేది పెద్ద డ్రామా అని ఎద్దేవా చేశారు. కవిత గురించి ఆలోచించే సమయం తనకే లేదని, ఇక మా సిఎం రేవంత్ రెడ్డికి ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. వరంగల్ లో కెసిఆర్ పెట్టిన సభ తాను ఒక్కడినే పెట్టగలనని కోమటి రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## ఎఫ్‌సిఐ తెలంగాణ రాష్ట్ర కాన్సులేటివ్ కమిటీ చైర్‌పర్సన్‌గా డికె అరుణ



**తొలి అక్షరం/హైదరాబాద్, మే 23:** మహబూబ్‌నగర్ లోక్‌సభ సభ్యురాలు, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణకు కేంద్ర ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించింది. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సిఐ) తెలంగాణ రాష్ట్ర కాన్సులేటివ్ కమిటీ చైర్‌పర్సన్‌గా ఆమెను కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు పార్లమెంట్ వ్యవహారాల శాఖ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నియామకం ద్వారా రాష్ట్రంలో ఆహార ధాన్యాల సేకరణ, నిల్వ, పంపిణీ, పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ సమర్థవంతంగా అమలు చేయడంలో డీకే అరుణ కీలక పాత్ర పోషిస్తారు. ఈ కమిటీ రైతులు, వినియోగదారుల హితాలను కాపాడటంతో పాటు తనిఖీలు నిర్వహిస్తూ, ఆహార ధాన్యాల నాణ్యత, నిల్వ సామర్థ్యం, రవాణా వంటి అంశాలపై సలహాలు ఇస్తుందని ప్రభుత్వం వెల్లడించింది. కాగా తనకు ఈ అవకాశం కల్పించినందుకు కేంద్ర ప్రభుత్వానికి ఎంపీ డీకే అరుణ కృతజ్ఞతలు తెలిపారు. 'రైతులు, పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయడం నా లక్ష్యం. ఈ బాధ్యత ద్వారా తెలంగాణలో ఆహార భద్రతను బలోపేతం చేయడానికి పూర్తి స్థాయిలో కృషి చేస్తా'నని ఆమె పేర్కొన్నారు. కాగా డీకే అరుణ స్వస్థలమైన గద్వాల పట్టణంలో ఈ నియామకం సందర్భంగా ఆమె అభిమానులు, బీజేపీ కార్యకర్తలు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. డీకే అరుణ నాయకత్వంలో తెలంగాణలో ఆహార ధాన్యాల నిర్వహణ, సమర్థవంతంగా ఉంటుందని విశ్వసిస్తున్నామని వారు పేర్కొన్నారు.

## ఎన్నికలప్పుడే రాజకీయాలు.. అందరినీ కలుపుకుని పోతా...

(మొదటి పేజీ తరువాయి)

ఇళ్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. మెదక్ జిల్లా పేరు చెబితేనే ఇందిరమ్మ గుర్తొస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. మెదక్ ప్రజలను కాంగ్రెస్ ఎల్లప్పుడూ గుర్తుపెట్టు కుంటుందన్నారు. గేట్ వే ఆఫ్ ఇండస్ట్రీస్‌గా జహీరాబాద్ కావాలని కృషి చేశామని తెలిపారు. జహీరాబాద్‌కు అవసరమైన నిధులు మంజూరు చేస్తామన్నారు. నారాయణఖేడ్ అభివృద్ధిపై ప్రత్యేకంగా సమీక్ష చేస్తామన్నారు. భవిష్యత్‌లోనూ మెదక్‌లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. సింగూరు ప్రాజెక్ట్‌ను ఎకో టూరిజం కింద తీర్చిదిద్దుతామన్నారు. సింగూరును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు నిధులు ఇస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రైతులను అప్పులబాధ నుంచి తప్పించామని.. రైతు భరోసా పథకం అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. గతంలో వరి వేస్తే ఉరే అన్నారని గుర్తుచేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కోసం రూ.5 వేల కోట్లకు పైగా కేటాయించామని చెప్పారు. కోటి మంది మహిళలను కోటీ–శ్వరులను చేసేందుకు కంకణం కట్టు–కున్నామని స్పష్టం చేశారు. ఆడబిడ్డను ఆర్థికంగా నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామన్నారు.ఆడబిడ్డ ఆర్థికంగా నిలబడితే కుటుంబాలు బాగుపడతాయని తెలిపారు. ఐదేళ్లలోపు కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామన్నారు. మీరు అండగా ఉండండి... ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాదని సిఎం రేవంత్ వెల్లడించారు. గత ప్రభుత్వ నేత అలిగి ఫామ్‌హౌస్‌లో పడుకున్నారంటూ విమర్శించారు. అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పనిచేస్తామని అన్నారు. ప్రతిపక్ష నేత అసెంబ్లీకి రావాలని... సలహాలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతిపక్ష రాజకీయ నాయకులు అసెంబ్లీకి రావాలని మరోసారి సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మీ 40 ఏళ్ల రాజకీయ అనుభవాన్ని మాకు చెప్పండని కోరారు. పదవి ఉంటేనే వస్తా అంటే ఎలా? అని ప్రశ్నించారు. మేము పదేళ్లు ప్రతిపక్షంలో ఉన్నామని.. ప్రతిపక్షంలో ఉంటే ప్రజల పక్షాన పోరాడాలని హితవు పలికారు. ఏ రోజు తాను సీఎంగా అహంకారానికి పోలేదని చెప్పారు. మీరు అండగా ఉంటే అద్భుతాలు చేస్తామని.. ప్రపంచంలో తెలంగాణని గొప్ప రాష్ట్రంగా తీర్చుదిద్దుతామని తెలిపారు. రైతులను అప్పుల బాధ నుంచి విముక్తి కలిగించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రైతు భరోసాని 12 వేలకు పెంచి సహాయం అందిస్తున్నామని చెప్పారు. భూమి లేని రైతులకు కూడా సహాయం అందిస్తున్నామని తెలిపారు.. వరి వేసుకుంటే ఉరే అని ఆనాటి సీఎం అన్నారని.. కానీ నేడు వరి పంటకు బోనస్ ఇస్తున్నామన్నారు. 18 నెలల్లో మహాలక్ష్మి పథకం కోసం 5500 కోట్లు– కేటాయించామని.. కోటి మంది మహిళలను కొటేశ్వరులు చేయాలన్నదే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. మిస్ వరల్డ్ కాంపిటీషన్ కి వచ్చిన వారు మన ఆడబిడ్డలు చేసిన వస్తువులను చూశారన్నారు.. మహిళలే బస్సులు కొని ఆర్టీసీకి కిరాయి ఇచ్చేలా చర్యలు తీసుకున్నట్లు– వివరించారు. ఇందిరమ్మని ఆదర్శంగా తీసుకుని సోనియమ్మ స్ఫూర్తితో ఆడబిడ్డలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేస్తామని భరోసా ఇచ్చారు.తెలంగాణ ఉద్యమంలో కీలకంగా ఉన్న యువతకు గత పదేళ్లుగా ఉద్యోగాలు లేవని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమంలో తాను ముందున్న అన్న వ్యక్తి ఇంట్లో మాత్రం అందరికి ఉద్యోగాలు వచ్చాయని విమర్శించారు.. నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి కోసం చర్యలు తీసుకుంటు–న్నామని.. మీ అందరూ అండగా ఉంటే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యమని చెప్పారు.అలాగే సీఎం రేవంత్‌రెడ్డి జగ్గారెడ్డి గురించి మాట్లాడారు. జగ్గారెడ్డి భూములు కోల్పోతున్న వారికి న్యాయం చేస్తారు. వారికి ఇళ్ల పట్టాలు అందించే బాధ్యత జగ్గారెడ్డికి అప్పజెబుతున్నా. వారికి మంచి భోజనం పెట్టించి జగ్గారెడ్డి పట్టాలు ఇస్తారు. జహీరాబాద్ అభివృద్ధి కోసం ప్రత్యేక సమీక్ష చేసి నిధులు మంజూరు చేస్తాం. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు...ఆ తర్వాత అభివృద్ధి మన అజెండా. సంజీవ రెడ్డి, సురేష్ షెట్కార్ నారాయణఖేడ్ కి రెండు కళ్లలాంటి వారు. పటాన్ చెరు మినీ ఇండియా ప్రాంతం. ఇఐఊర, ఇఉర, కఒః, ఇక్రిశాట్ ఇవన్నీ కాంగ్రెస్ హయాంలో వచ్చినవే.. సింగూరు నుంచి మంజీరా జలాలు హైదరాబాద్ దాహార్తిని తీరుస్తున్నాయి. సింగూరు ప్రాజెక్టును టూరిజం హబ్ గా మారుస్తాంఅని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

## మళ్లీ జడలు విప్పుతున్న కరోనా

(మొదటి పేజీ తరువాయి)

గత రాత్రి కరోనా పరీక్షలు చేశారు. ఈ నేపథ్యంలో ఆమెకు కరోనా సోకినట్లు– రిమ్స్ వైద్యులు తేల్చారు. వృద్ధురాలికి వైద్యులు చికిత్స అందజేస్తున్నారు. ఇక కడప జిల్లాలో మరోసారి మొదటిగా ఒక కరోనా కేసు వెలుగులోకి రావడంతో జిల్లా ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక నిన్న విశాఖలో ఓ మహిళకు కరోనా పాజిటివ్‌గా తేలింది. దీంతో ఏపీలో ఇప్పటి వరకు రెండు కరోనా కేసులు నమోదు అయ్యాయి. విశాఖలో వివాహితకు కరోనా పాజిటివ్ అని తేలింది. మద్దెలపాలెంలోని పిఠాపురం కాలనీకి చెందిన 28 ఏళ్ల మహిళకు కోవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. వివాహిత చలి జ్వరం, తీవ్రమైన దగ్గుతో ఓ ప్రైవేటు–ఆస్పత్రిలో చేరగా.. వైద్య పరీక్షల్లో కోవిడ్ 19గా నిర్ధారణ అయ్యింది. దీంతో ఆరోగ్య శాఖ అధికారులు కేజీహెచ్‌లో మరోసారి శాంపిల్‌ను పరీక్షించగా అది కూడా పాజిటివ్ గానే నిర్ధారణ అయ్యింది. ఆమె ఆరోగ్యం నిలకడగా ఉండగా వైద్యులు ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేయగా హోం ఐసోలేషన్‌లో ఉంచారు. ఆ వెంటనే ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. మద్దెలపాలెంలో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు. వివాహిత కుటుంబ సభ్యులందరికీ కరోనా పరీక్షలు నిర్వహించేందుకు నమూనాలు సేకరించి కేజీహెచ్‌కు పంపించారు. వారందరూ కూడా హోం ఐసోలేషన్‌లో ఉండాలని వైద్యులు సూచించారు. కాగా.. ఇప్పటికే ఏపీ వైద్య ఆరోగ్య శాఖ కరోనాకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్పష్టమైన ఆదేశాలిచ్చింది. గ్రూప్‌గా ఉన్న చోట తిరగవద్దు అంటూ పలు ఆదేశాలను ఈనెల 21నే వైద్య ఆరోగ్య శాఖ ఇచ్చింది.ప్రజలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో మాస్కులు కచ్చితంగా వాడాలని పేర్కొంది. అలాగే చలి జ్వరం , దగ్గు, అలసట, గొంతునొప్పి, రుచి–వాసన కోల్పోవడం, తలనొప్పి, కండరాల నొప్పులు, బాడీ పెయిన్స్, ముక్కు కారడం, ముక్కు దిబ్బడ, వికారం, వాంతులు, విరోచనాలు ఉంటే వెంటనే ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. రైల్వేస్టేషన్లు , బస్టాండ్లు విమానాశ్రయాలు వంటి వాటిలో కోవిడ్ నిబంధనలు పాటించాలని ఏపీ ఆరోగ్య శాఖ ఆదేశాలు జారీ చేసింది.

## కవిత లేఖపై స్పందించాల్సిన అసవరం లేదు

(మొదటి పేజీ తరువాయి)

అయ్యాక కూడా కెసిఆర్ అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని మండిపడ్డారు. పార్టీ కేడర్‌ను కెసిఆర్ కలవట్లేదని స్వయంగా కవిత తనతో చెప్పిందని, బిఆర్‌ఎస్ పార్టీ డాడీ, డాటర్, సన్, సన్–ఇన్ లా.. పార్టీ అని విమర్శించారు.ఇకపోతే సైనికులను కించపరిచేలా సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడటం సరికాదని, దేశం ప్రశాంతంగా ఉందంటే సైనికులే కారణమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..2018 ఎన్నికలప్పుడే బిఆర్‌ఎస్ పొత్తు అంటే వ్యతిరేకించామని, రాజకీయంగా మమ్మల్ని తిట్టండి, సైనికులను కాదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సర్జికల్ స్ట్రైక్ పై మాజీ సిఎం కెసిఆర్, కవిత ఆధారాలు అడిగారని అదే తరహాలో ఇప్పుడు రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాతున్నారని కిషన్ రెడ్డి మండిపడ్డారు. బీజేపీ అధికారంలోకి వస్తే మేడిగడ్డపై సీబీఐ విచారణ చేయిస్తామని తమ మేనిఫెస్టోలో పెట్టామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గుర్తు చేశారు. బీటలు వారుతున్న పరిస్థితిలో కాంగ్రెస్ కు తెలివి వచ్చిందని.. సీబీఐ విచారణకు ఇవ్వాలని రాష్ట్ర అధ్యక్షుడుగా తాను డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. కుటుంబ పార్టీలు ప్రజల కొంపలు ముంచుతాయన్నారు. ఆ ఉత్తరం ఓ డ్రామా.. డాడీ డాటర్‌ల మధ్య మాటలు లేవని ఇప్పుడే తెలిసింద న్నారు. ఆ పార్టీ గురుంచి పెద్దగా ఆలోచించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఆ పార్టీ కి భవిష్యత్తు లేదని విమర్శించారు. తెలంగాణలో బీజేపీ ప్రత్యామ్నాయం అని ప్రజలు అనుకుం టున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు... రేవంత్ రెడ్డి సర్టిఫికెట్ కోసం తాను పని చేయడం లేదని.. తాను దుప్పటి కప్పుకుని పడుకుంటానని... రేవంత్ రెడ్డి ఏమీ కప్పుకుని పడు కుంటారు... నాకైతే తెలియదని వ్యాఖ్యానించారు. నక్సలైట్ ఎన్‌కౌంటర్లపై కిషన్ రెడ్డి మాట్లాడారు. టెర్రరిస్టు కార్యకలాపాలకు వ్యతిరేకంగా ఉద్యమం చేసిన వ్యక్తిని నేను. నక్సలైట్లతో చాలాసార్లు చర్చలు జరిగాయి. చాలా మంది బయటకు వచ్చారు.. ఈ రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రులు అయ్యారు. హింసకు తావులేదు. జనజీవన స్రవంతి లోకి రావాలని మేము కోరుతున్నాం. తుపాకిల ద్వారా హింస ద్వారా ఏమీ సాధించలేరుని వ్యాఖ్యానించారు. రైతులు ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ధాన్యం కొనుగోలు పై ప్రభుత్వం దృష్టి సారించి పూర్తిగా చేయాలని కోరుతున్న. 53 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించేందుకు కేంద్రం రాష్ట్రంతో ఒప్పందం. ఇంకా అదనంగా తీసుకునేందుకు కేంద్రం సిద్ధంగా ఉంది.. ధాన్యం సేకరణ లో రాష్ట్ర ప్రభుత్వం పై నయా పైసా భారం పడదు. అదనపు సెంటర్ లు అయినా ఓపెన్ చేసి రైతుల దగ్గర ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఇప్పట్లో జరుగుతాయనే నమ్మకం నాకు లేదు. ఎన్నికలు ఎప్పుడు జరిగిన బీజేపీ సిద్ధమేనని కేంద్ర మంత్రి తెలిపారు. ఢిల్లీకి రేవంత్ కప్పం కడుతున్నారని పునరుద్ఘాటించారు.

## హెరాల్డ్ కేసులో రేవంత్ పేరు ప్రస్తావన

(మొదటి పేజీ తరువాయి)



ఇప్పిస్తానని రేవంత్ రెడ్డి ప్రలోభ పెట్టాడని ఇడి నమోదు చేసిన చార్జిషీట్‌తో సిఎం అవినీతి సామ్రాజ్యం బట్టబయలైందని అన్నారు. అధికారం కోసం ముఖ్యమంత్రి కాకముందే కాంగ్రెస్ పార్టీ పెద్దలకు వందల కోట్లు కట్టబెట్టిన వ్యవహారం కుండబద్దలు కొట్టినట్టయిందని పేర్కొన్నారు. వందల కోట్లతో మొదలైన రేవంత్ అవినీతి బాగోతం గత ఏడాదిన్నరలో సిఎం పదవిని అడ్డం పెట్టుకుని ఏకంగా వేల కోట్లకు చేరిందని ఆరోపించారు. దివ్యమైన తెలంగాణని దివాళా తీసి వేల కోట్లు కొల్లగొట్టడం వల్లే ఇడి కేసులో రేవంత్ రెడ్డి అడ్డంగా ఇరుక్కుపోయారని దుయ్యబట్టారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి,– పొంగులేటి తరహాలో చీకట్లో బిజెపి పెద్దల కాళ్లు పట్టుకుంటారా..? అని నిలదీశారు. ఇడి కేవలం చార్జిషీటులో పేరు పెట్టడం వరకే పరిమితం అవుతుందా.. లేక రేవంత్ రెడ్డిని విచారణను పిలిచి మొత్తం అవినీతి కుంభకోణాలను కక్కిస్తుందా..? అని ప్రశ్నించారు. రాష్ట్ర కాంగ్రెస్‌లో రోజురోజుకూ పేట్రేగిపోతున్న అంతర్గత కుమ్ములాటలతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా కకావికల మైందని, పెరిగిపోతున్న తిరుగుబాట్లతో సిఎం కుర్చీ ఎప్పుడూ కూలిపోతుందో అనే భయం రేవంత్ రెడ్డిని అడుగడుగునా వెంటాడుతోందని అన్నారు. ఏం చేయాలో తెలియని దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటు–న్న కాంగ్రెస్, ముఖ్యమంత్రి.. అ–టె–న్షన్ డైవర్షన్ కోసం రోజురోజుకూ చేస్తున్న చిల్లర చేష్టలు, కొత్త కుట్రలకు తెరపడినట్టే అని పేర్కొన్నారు. సిఎం రేవంత్‌కు పిల్లనిచ్చిన మామ సూదిని పద్మారెడ్డియే స్వయంగా కాళేశ్వరంలో అవినీతి జరగలేదనడంతో ముఖ్యమంత్రికి, కాంగ్రెస్ ొఫ్యూజులు ఒక్కసారిగా ఎగిరిపోయయని వ్యాఖ్యానించారు. కమీషన్లు లేనిదే ప్రభుత్వంలో ఒక్కటంటే ఒక్క ఫైలు కదలడం లేదని స్వయంగా కేబినెట్ మంత్రి కొండా సురేఖ కుండబద్దలు కొట్టడంతో కాంగ్రెస్ నిర్వాకా లన్నీ వరుసగా వెలుగుచూస్తున్నాయని చెప్పారు.30 శాతం పర్సెంటేజీలు ఇవ్వనిదే సొంత ప్రభుత్వం లో పనులు కావడం లేదని సాక్షాత్తూ కాంగ్రెస్ ఎంఎల్ఎ అనిరుధ్ రెడ్డి ఆ పార్టీ బట్టలిప్పడంతో కాంగ్రెస్ నిజస్వరూపం బయటపడిందని వ్యాఖ్యానించారు.నాలుగు కోట్ల ప్రజల ము ందు ముఖ్య మంత్రి అవినీతి బాగోతం బట్టబయలు కావడంతో కుడితిలో పడిన ఎలుకలా కాంగ్రెస్ పార్టీ కొట్టు–కుంటోందని విమర్శించారు. పచ్చని రాష్ట్రంలో చిచ్చుపెట్టడమే కాకుండా వేల కోట్ల ప్రజా ధనాన్ని లూటీ చేస్తూ, పేదల జీవితాలతో చెలగాటమాడుతున్న ముఖ్యమంత్రి పాపం పండిందని వ్యాఖ్యానించారు. చివరికి ధర్మం గెలుస్తుంది..జై తెలంగాణ..జై కెసిఆర్ అంటూ కెటిఆర్ ట్వీట్ చేశారు.

## తెల్ల ఏనుగులా కాళేశ్వరం ప్రాజెక్ట్

(మొదటి పేజీ తరువాయి)

వాళ్లే కమిషన్ ముందు విచారణకు హాజరయ్యారని గుర్తు చేశారు. నోటీసులు ఇచ్చాక జ్యుడీషియల్ కమిషన్‌నే కించపరిచేలా మాట్లాడుతున్నారని విమర్శించారు. చట్టపరమైన చర్యలు తీసుకునేం దుకే జ్యుడీషియల్ కమిషన్ వేశామన్నారు. బాంబులు వేశారని చెబుతున్నారు.. అప్పుడు మీరే ప్రభుత్వంలో ఉన్నారు. మేడిగడ్డపై బాంబులు వేస్తే అప్పుడు ఎఫ్‌ఐఆర్‌లో ఎందుకు పేర్కొనలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును తెల్ల ఏనుగుతో పోల్చుతూ కాగ్ నివేదికలో పేర్కొంది. భారాస నేతలు జేబులు నింపుకొనేందుకు మేడిగడ్డ ప్రాజెక్టు ప్రాంతం మార్చారు. డీపీఆర్‌లో పేర్కొన్న ప్రదేశం కాకుండా మరోచోట ప్రాజెక్టు కట్టారు. నాలుగు రెట్లు– వ్యయం పెరిగిన ప్రాజెక్టుతో అదనపు ఆయకట్టు– నామమాత్రంగా పెరిగింది. కేవలం కమీషన్ల కోసమే ప్రాజెక్టు ప్రాంతం మార్చారు. కాళేశ్వరం తెల్ల ఏనుగుగా మారబోతోందని కేంద్ర సంస్థలు చెప్పాయి. భారాస ఎంపీల మద్దతుతోనే ఎన్డీఎస్ఏ చట్టం వచ్చింది. కాళేశ్వరం డీపీఆర్, రీడిజైన్, నిర్మాణంలో లోపాలు ఉన్నాయని ఎన్డీఎస్ఏ చెప్పింది. ప్రాజెక్టును పునఃవినియోగంలోకి తేవడంపై మేం చాలా అధ్యయనం చేస్తున్నాం. ప్రాజెక్టు పునాదుల్లోనే ఎన్నో లోపాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. కూలిపోయిన ప్రాజెక్టును అద్భుతమని నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారు. జ్యుడీషియల్ కమిషన్ ముందు హాజరై వాళ్ల వాదన ఏంటో వినిపించాలని ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు.

## అవును నేనే లేఖ రాసా...

(మొదటి పేజీ తరువాయి)

నాయకత్వంలోనే పనిచేస్తాం. లేఖ రాయడంలో పర్సనల్ ఎజెండా ఏమీ లేదని కవిత చెప్పుకొచ్చారు. కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ ముందుకు పోతుందని వెల్లడించారు. తనకు పార్టీ, కేసీఆర్‌తో ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేశారు. జై కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు. ప్రతిపక్ష నాయకులు సంబర పడొద్దని.. వాళ్లకు కోతికి కొబ్బరి చిప్పదొరికి నట్టయ్యి ఒదన్నారు. 'నేను నాకొడుకు గ్రాడ్యుయే షన్ సెర్మనీ పూర్తి చేసుకుని అమెరికా నుంచి వెళ్లి వచ్చే లోపల మరేదో లేఖ లీకైందని చెప్పి గత రెండు మూడు రోజులుగా హంగామా జరుగుతున్నట్లు– తెలుస్తోంది. ఈ సందర్భంగా నేను చెప్పదలుచుకున్నది ఒక్కటే. రెండు వారాల కిందట కేసీఆర్‌కి లేఖ రాయడం జరిగింది. గతంలో కూడా నా అభిప్రాయాలను కేసీఆర్‌కు లేఖ ద్వారా తెలియజేయడం జరిగింది. ఈ సారి కూడా లేఖ రాశాను. నేను మొన్ననే చెప్పాను. కుట్రలు కుతంత్రాలు జరుగుతున్నాయి అని. చెప్పిన కొద్ది రోజుల్లోనే నేను అంతర్గతంగా కేసీఆర్ కి రాసిన ఉత్తరం బహిర్గతం కావడంతో పార్టీలో ఏం జరుగుతుందో అన్నది మనమందరం ఆలోచించాల్సిన విషయం. నేను వేరే విషయాలు ఏం చెప్పలేదు. నేను కేవలం పార్టీలో అన్ని స్థాయిల్లో ఉన్న నాయకులందరూ అనుకుంటున్న విషయాలు దాదాపు సగం తెలంగాణ ప్రజలు అనుకుంటు–న్న విషయాలను మాత్రమే నేను పెద్ద ఎత్తున చెప్పడం జరిగింది. తనకు ఎలాంటి పర్సనల్ ఎజెండా లేదు. తనకు వ్యక్తిగతంగా ఎవరి మీద ద్వేషం లేదు. ఎవరి మీద ప్రేమ లేదు. కానీ నేను రాసిన లేఖ. అంతర్గతంగా రాసిన లేఖ బహిర్గతమైందంటే దీని వెనుక ఉన్నది ఎవరు అనేది ఆలోచించుకోవాల్సిన విషయమని కవిత వ్యాఖ్యానించారు.

# స్థానిక సమస్యలపై పోరాటాలకు కార్యాచరణ రూపొందించుకోవాలి

- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 23:** ప్రజలు నిరంతరం ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలపై పోరాటాలకు కార్యాచరణ రూపొందించుకోవాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.సిపిఐ గుండం రాజుపల్లి శాఖ సమావేశం జరగగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మావోయిస్టుల సమస్యను ఆర్థిక ,సామాజిక కోణంలో చూడకుండా శాంతి భద్రతల సమస్యగా చూసి వారిపై ఆధునిక సాంకేతిక ఆయుధాలను ఉపయోగించే మిలిటరీ దాడులను చేయడం అమానుషమని ఆపరేషన్ కగార్ వెంటనే ఆపి శాంతి చర్చలు ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గుండంరాజుపల్లి శాఖ కార్యదర్శిగా ఓగ్గుల వెంకన్నను ఐదుగురుతో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి గంజి శేషాద్రి రెడ్డి, దొంతు స్టాలిన్ పోలేపాక వెంకన్న, కందుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ జిల్లా గిరిజన ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్టు ఉపాధ్యాయుల నూతన కమిటీ ఎన్నిక



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 23:** ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్ సంఘం ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఎన్నిక కావడం ఆనవాయితీ మహబూబాబాద్ జిల్లా నూతన కమిటీని శుక్రవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వట్టం శంకర్, సమ్మయ్య రాథోడ్, అరుణ్ కుమార్ ల ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది.మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు భూక్య హరికిషన్, ప్రధాన కార్యదర్శి కున్సోత్ దేవేందర్,వర్కింగ్ ప్రెసిడెంట్ భానోత్ కిషన్, కోశాధికారి గుగులోతు చిట్టిబాబు, ఉపాధ్యక్షులు బానోత్ మంగిలాల్, మల్లెల రాము కార్యదర్శులు పోరిక అనిల్, ధరంసోత్ తిరుపతి, కోన్సోత్ కిషన్ సమాచార ప్రచార కార్యదర్శి బానోతు రవీందర్, రంజిత్ కుమార్.కార్యవర్గ సభ్యులుగా వట్టం రామచందర్, మూడు స్వామి, గుగులోతు నాను, నునావత్ వీరన్న, ఎస్ ఆదినారాయణ, ఇస్లావత్ రాము లను రాష్ట్ర కమిటీ ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు ఉపాధ్యాయులు గత 20 సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో విధులు నిర్వర్తిస్తూ, అనేక సమస్యలతో సతమతమవుతున్న సి ఆర్ టి ల సమస్యలపై దృష్టి పెడతానని, పాఠశాలల్లో విద్యార్థుల 100% ఉత్తీర్ణత పై దృష్టి సారిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీకి ఉపాధ్యాయులు అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

# ప్రత్యేక అధికారులు కొనుగోళ్ల కేంద్రాల తనిఖీలు

- రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి...
- ధాన్యం కొనుగోళ్ల జిల్లా లక్ష్యం పూర్తి చేయుటకు అధికారులు కృషి చేయాలి.
- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 23:** ప్రత్యేక అధికారులు కొనుగోళ్ల కేంద్రాల తనిఖీలు నిర్వహించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోళ్ల జిల్లా లక్ష్యం పూర్తి చేయుటకు అధికారులు కృషి చేయాలన్నారు, జిల్లా కలెక్టర్ శుక్రవారం సిరోలు, కురవి, మహబూబాబాద్ మండలం కొత్తూరు, అయ్యగారి పల్లి, నేరెడ, కురవి, మాదాపురం, గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు,ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత కేంద్రాలలో ఇప్పటివరకు వచ్చిన దాన్యం, ఇంకా రావాల్సిన దాన్యం, మిల్లులకు తరలించిన వివరాల నమోదు రిజిస్టర్ ను పరిశీలించారు,కొనుగోళ్లు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలని రవాణా చేయు సందర్భంలో ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిన సంబంధిత సెంటర్ నిర్వాహకులపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు,ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృశ్య వర్షాలు పడే అవకాశం ఉందని అందుకు తగిన ఏర్పాట్లను సెంటర్ నిర్వాహకులు రైతులకు కల్పించాలని, రైతును కూడా అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు,గన్ని సంచులు, టార్పాలిన్సు, తదితర సౌకర్యాలను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు,జిల్లా వ్యాప్తంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, అన్లోడ్ చేసిన లారీలను అవసరం ఉన్న చోటకు వెంట వెంటనే పంపాలని తద్వారా ఎక్కడ రైతులు ఇబ్బంది పడకుండా ఉంటారని సూచించారు,హమాలీలను సిద్ధంగా ఉంచుకోవాలనీ, లారీ కాంట్రాక్టర్స్, రైస్ మిల్లర్లు, సెంటర్ నిర్వాహకులు సంబంధిత క్లస్టర్ సిబ్బంది, అందరూ సమన్వయంతో ఉండాలన్నారు,ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన ప్రదేశాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ సందర్శనలు చేసి ఎలాంటి జాప్యం లేకుండా వారం రోజుల లోపు జిల్లాలోని ధాన్యం కొనుగోల లక్ష్యం చేరుకోవాలని ఆయన తెలిపారు,కొనుగోలు చేసిన ధాన్యముకు సంబంధించి రైతు వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి వారికి డబ్బులు వెంటనే పడే విధంగా వ్యవసాయ శాఖ సంబంధిత సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు, కలెక్టర్ వెంట జిల్లా సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, తహసిల్దార్లు, విజయ, రాజేశ్వరరావు, పున్నం చందర్, తదితరులు ఉన్నారు.



# బయ్యారం సొసైటీలో జీలుగులు, జనములు విత్తనాల పంపిణీ

- ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య..




**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 23:** బయ్యారం పట్టణ కేంద్రంలో బయ్యారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు మూల మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య జనములు, జీలుగుల విత్తనాలు రైతులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జిలుగులు, జనుముల ఎరువుల రూపంలో ఉపయోగపడే అధిక దిగుబడి పెరుగుతుందని అన్నారు. ప్రజాపాలనలో రైతులకు 50% రాయితీతో విత్తనాలు అందించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని తెలిపారు. మండలంలో ప్రతి రైతు వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి పెట్టి అధిక దిగుబడి వచ్చే విధంగా సంవత్సరానికి ఒకసారి పంటలు మారుస్తూ వేసుకోవాలని సూచన చేశారు.అనంతరం సంఘ అధ్యక్షులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జీలుగులు, జనములు రైతులకు సరిపడ రావడం లేదని బయ్యారం మండలం వ్యవసాయపరంగా పెద్ద మండలమని రైతులందరికీ పూర్తిస్థాయిలో విత్తనాలు అందించాలని ఎమ్మెల్యే సమక్షంలో జిల్లా అధికారులను కోరారు.అలాగే ఇప్పటివరకు రుణమాఫీ వచ్చిన రైతులు సుమారు 4316 మంది రైతులని, బోనస్ 2205 మంది రైతులకు వచ్చిందని, అలాగే మండలంలో 37 కోట్ల రుణమాఫీ అయిందని తెలిపారు.అలాగే సబ్సిడీ విత్తనాలు రైతులందరూ వినియోగించుకోవాలని కోరారు.అనంతరం మండల కేంద్రంలో మద్దెల శోభన్ బాబు కుమారుడు మద్దెల శివ వివాహానికి, కొత్తపేట గంధంపల్లిలో జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బోడ సాయి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య, సంఘ డైరెక్టర్లు సీతారాం రెడ్డి, నుద్దునూరు యశోద, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల, ఏడిఏ శ్రీనివాస్, ఎమ్మార్వో నాగరాజు, ఎంపీడీవో విజయ, ఏవో రాంజీ నాయక్, ఏఈవోలు తేజ అఖిల్, రచన, సంఘ కార్య నిర్వహణ అధికారి అనూష, మండల కాంగ్రెస్ నాయకులు పగడాల శ్రీను, గుంజ వీరస్వామి, కడియాల వెంకట్రామయ్య, కోడి శ్రీను, బొమ్మకంటి రాంబాబు, రైతులు కొల్ల హరినాథ్ బాబు, నామ బాబురావు, నూతక్కి భూషణరావు, పుట్టగుంట సత్తిబాబు, పశువుల కృష్ణ, బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పాలనా అధికారుల రాత పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించాలి


- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 23:** ఈ నెల 25వ తేదీన జరగనున్న గ్రామ పాలనా అధికారుల రాత పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పేర్కొన్నారు.శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయాల భవన సముదాయంలో కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మ చారీ లతో కలిసి సంబంధిత అధికారులతో పరీక్ష నిర్వహణపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ నెల 25వ తేదీన ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్ష జరగనున్నట్లు తెలిపారు.జీపీఓల నియామకంలో భాగంగా పూర్వ వీఆర్వో, వీఆర్ఏలకు ఆప్షన్ల కింద అవకాశం కల్పించి జిల్లా లో( 152) మంది ఈ పరీక్షకు హాజరుకానున్నారని వెల్లడించారు.పరీక్షా కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా అన్ని ఏర్పాట్లను చేయాలన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని,తాగునీరు, మూత్రశాలలు,తదితర మౌలిక వసతులను కల్పించాలని, వైద్య సిబ్బంది సరిపడా ఔషధాలతో కేంద్రం వద్ద అందుబాటులో ఉండాలని, ఎక్కడా కూడా మాస్ కాపీయింగ్ కు ఆస్కారం ఇవ్వకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా పక్కాగా, ప్రశాంత వాతావరణంలో పరీక్షను జరిపించాలన్నారు. పరీక్ష కేంద్రంలోకి ఎవరికీ కూడా మొబైల్ ఫోన్ లకు అనుమతి లేదన్నారు. అలాగే ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీ చేశాకే పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలన్నారు. అదే విధంగా పరీక్ష ప్రశ్న పత్రాలను అత్యంత జాగ్రత్తగా పటిష్ట భద్రత నడుమ పరీక్ష కేంద్రానికి చేరవేయాలని, జవాబు పత్రాలను కూడా నిర్దేశిత ప్రాంతాలకు పంపించాలని సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎ. రవీందర్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి రవి రాథోడ్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మదార్, మహబూబాబాద్ రూరల్ సి.ఐ పి.సర్వయ్య, కలెక్టరేట్ ఏ.వో పవన్ కుమార్, సి.సెక్షన్ సూపరింటెంట్ వినోద్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంకర్ల మురళీ కృష్ణ కుమారుడి వివాహానికి హాజరైన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే23:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పార్లమెంట్ ఆలేరు నియోజకవర్గం పరిధిలోని రాయగిరిలోని జి.పి.ఆర్ గార్డెన్లో జరిగిన కునూరు వాస్తవ్యులు అంకర్ల మురళి కృష్ణ ముదిరాజ్ కుమారుడు భరత్ కుమార్ ముదిరాజ్ – మౌనికల వివాహ కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించి ఆ తరువాత విరవెల్లి స్టేజ్ దగ్గరలోని సన్ రైస్ ఏ.టీ.ఆర్ గార్డెన్లో జరిగిన దాతర్ పల్లి మాజీ సర్పంచ్ మరియు మాజీ ఎంపీటీసీ కల్నే ఐలయ్య కూతురు లక్ష్మి కార్తీక–శివ కుమార్ ల వివాహ కార్యక్రమంలో మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుతో కలిసి పాల్గొన్న భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్.ఈ కార్యక్రమంలో తాజామాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి , భువనగిరి తాజామాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే23:** తెలంగాణ రాష్ట్ర రోడ్లు,భవనాలు మరియు సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య శుభాకాంక్షలు తెలిపారు. బీర్ల ఐలయ్యతో పాటుగా పాల్గొని తెలియచేసిన ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి.మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# మోటాకోండుర్‌లో కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే23:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో శుక్రవారం రోజు పేదల పెన్నిధి తెలంగాణ ముద్దుబిడ్డ తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నూనెముంతల సంతోష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చాడా శశిధర్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ ఏకు సంతోష్ రెడ్డి ,బొడిగె బిక్షపతి,ఓర్సు యాదగిరి, బచ్చే రాములు, పంతుల భూపాల్, పులి సత్తయ్య, కంచర్ల మధు, పన్నీరు నరసింహ, పంతుల శేఖర్, ఆడపు శ్రీరాములు మరియు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి సహస్రను ఆశీర్వదించిన తొలిఅక్షరం రిపోర్టర్ సుధాకర్ కొయ్యడ





**తొలి అక్షరం/నెక్కొండ మే 23:** వరంగల్ జిల్లా మహబూబాబాద్ మండల పరిధిలోని గాజుల గట్టు గ్రామానికి చెందిన వీరగాని ఉప్పలమ్మ– ఎల్లయ్య కుమారుడైన ఈరగాని ప్రియాంక –ఏకాంబ్రం దంపతుల కుమార్తె సహస్ర, దేవాన్ష్ సారి మరియు దోతి కట్టించుట కార్యక్రమానికి హాజరై న నెక్కొండ మండల తొలిఅక్షరం రిపోర్టర్ కొయ్యడ సుధాకర్,ఆత్మకూరి శ్రీనివాస్ ఎల్,ఐ, సి, ఆత్మకూరి సాయి భరద్వాజ్, పులి శ్రీనివాస్, మహేష్, లింగాల మల్లేష్, పులి లావణ్య –రాంబాబు, దేవాన్ష్, అమూల్య, పులి ముత్తమ్మ, శ్రీదేవి, లక్ష్మీ నర్సమ్మ, బంధుమిత్రులు సహచరులు పాల్గొనడం జరిగింది.

# ఆత్మకూరులో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే23:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కాంగ్రెస్ పార్టీ అధ్యర్యంలో శుక్రవారం రోజు పేదల పెన్నిధి తెలంగాణ ముద్దుబిడ్డ తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.







## వంగపల్లిలో హనుమాన్ జయంతి సందర్భంగా అన్నదానం కార్యక్రమం

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే23:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో హనుమాన్ కమిటీ సభ్యులు బిజెపి జిల్లా నాయకులు దొంతు భరత్ అధ్యక్షతన హనుమాన్ జయంతి సందర్భంగా అన్నదానంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు ఉట్కూరు అశోక్ గౌడ్, మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్, స్టేట్ కౌన్సిల్ నెంబర్ రచ్చ శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు గుంటిపల్లి సత్యం మరియు కల్లెంశ్రీనివాస్ గౌడ్ అన్నదాన కార్యక్రమానికి మూడు వేల రూపాయలు డొనేట్ చేయడం జరిగింది.వంగపల్లి గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని భక్తి శ్రద్ధలతో హనుమాన్ జయంతి ఘనంగా చేయడం జరిగింది.

## ఫిట్నెస్ జిమ్‌ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే23:** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫిట్నెస్ జిమ్ నీ ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.ఈ సందర్భంగా ఫిట్నెస్ జిమ్ యాజమాన్యం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసలుగా కాకుండా పెడదారిన పోకుండా ప్రతిరోజు వ్యాయామం చేస్తూ ఆరోగ్యంగా ఉండాలని శరీర దృఢత్వం కలిగి ఉండాలని రోజు వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు.

## బొడ్రాయి,దుర్గమ్మ పండుగలో పాల్గొన్న ప్రభుత్వ విప్





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే23:** భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో బొడ్రాయి దుర్గమ్మ పండుగలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిలో భాగంగా గ్రామ దేవత పండుగలు చాలా ప్రత్యేకంగా భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. గ్రామాలలో పెద్ద ఎత్తున ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.గ్రామ ప్రజలపై దుర్గమ్మ తల్లి దీవెనలు ఎల్లవేళలా ఉండాలని అందరు సుఖ సంతోషాలతో గడపాలని ఆ భగవంతుని వేడుకోవడం జరిగింది.

## జర్నలిస్టు సోదరా 31న చలో హైదరాబాద్


- యాదగిరిగుట్టలో రజతోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు గొట్టిపర్తి భాస్కర్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే23:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం శుక్రవారం రోజున జర్నలిస్టుల రజతోత్సవ పోస్టర్ ను జర్నలిస్టుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొట్టిపర్తి భాస్కర్ అవిష్కరించి మాట్లాడుతూ తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులనీ నినదించి తెలంగాణను సాకారం చేసిన ఘనత జర్నలిస్టులకు దక్కిందని టీయూడబ్ల్యుజే రాష్ట్ర ఉపాధ్యక్షులు గొట్టిపర్తి భాస్కర్ అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని వైకుంఠ ద్వారం రజతోత్సవ పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. జర్నలిస్టులు తమ వృత్తిని సైతం లెక్కచేయకుండా పోరాడి తెలంగాణ సాకారం చేశారని చెప్పారు. ఎన్నో కష్టనష్టాలుకు ఓర్చి ఉద్యమంలో పాల్గొన్న జర్నలిస్టులకు సరైన గౌరవం దక్కాల్సిన అవసరం ఉందని చెప్పారు. రాష్ట్ర అధ్యక్షులు, మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం జరిగే పోరాటాలలో పాల్గొంటామని చెప్పారు. జిల్లా అధ్యక్షులు అనిల్, జిల్లా నాయకులు గుండ్లపల్లి శ్రీరామ్ గౌడ్, కల్లెం సంపత్ గౌడ్, బోధనకు నరేందర్, మాటూరి ప్రభాకర్,బూడిద శ్రీహరి, గోర్ల నవీన్, జేగిని విజయ్, లింగాల సుధాకర్, గుండు రవి, మేకల రాజు,పుట్ట హనుమత్, గుండు మహేందర్, డంగు నరేందర్, బుక్కాల నరేష్, ఫోటో జర్నలిస్టుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గంధమల్ల రాజు, గుజ్జ నరేష్,మొగిలిపాక కనక రాజు, వడ్లకొండ సిద్ధులు, కర్రె గణేష్,తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ హైస్కూలులో వేసవి శిక్షణ తరగతులను సందర్శించిన జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ ప్రతినిధులు

- కానుగంటి శ్రీశైలం, కురిమేటి యాదయ్య




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే23:** యాదాద్రి భువనగిరి జిల్లా జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం శుక్రవారం (తేదీ:23-5-2025)రోజున ఆత్మకూరు(ఎం) మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా ప్రవేశపెట్టిన వేసవి శిక్షణ తరగతులకు స్థానిక జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ ప్రతినిధులు కానుగంటి శ్రీశైలం, కురిమేటి యాదయ్యలు సందర్శించడం జరిగింది.ఈ కార్యక్రంలో ఎంఈఓ కె.మహాదేవ రెడ్డి మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో పిల్లలకు ఆటపాటలతో కూడిన డ్రాయింగ్ (చిత్రలేఖనం) చేస్తూ, క్యారం బోర్డు, రింగ్ బాల్ ,వాలీబాల్ తదితర (ఇండోర్ గేమ్స్)ఆటలను ఆడుకోవడానికి మెటీరియల్తో వేసవిలో పిల్లలు ఎండలో తిరగకుండా ఈతకు వెళ్లి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని అన్నారు. ప్రతీ విద్యార్థి ఉదయము 8.00 గంటల నుండి 11.00 గం.వరకు విధిగా హాజరు అయి సమయాన్ని సద్వినియోగం చేసుకొని మానసిక ఉల్లాసం మేధా సంపత్తి పెంచు కోవాలన్నారు. ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ఈ శిక్షణ కార్యక్రమం ఇంకా 31 మే 2025 వరకు కొనసాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వేసవి శిక్షణ తరగతులకు తమ ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలందరూ తప్పకుండా హాజరయ్యేలా ప్రోత్సహించాలని ఈ సందర్భంగా వారికి స్నాక్స్ పంపిణీ జేయడం జరిగింది .ఈ కార్యక్రమానికి హాజరైన పిల్లలతో రేపటి నుండి ఎక్కువ మంది పిల్లల్ని హాజరయ్యేలా లీగల్ సర్వీస్ ప్రతినిధులు కానుగంటి శ్రీశైలం , కురిమేటి యాదయ్యలు మోటివేషన్ చేస్తూ ప్రోత్సహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్ర మౌళి, ఆలీ, అనంత రెడ్డి, సత్యం, కే. సునీత, మధుసూధన్ రెడ్డి,సీఆర్పీ సత్యం, ఆశ వర్కర్ రాచమల్ల శిరీషలు పాల్గొన్నారు.

## మహిళల నాయకత్వాన్ని బలోపేతం చేయాలి: వీలీడ్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మల్లీశ్వరీ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే23:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట రూరల్‌మహిళలు అన్ని రంగాలలో ముందుకెళ్లేందుకు గాను నాయకత్వాన్ని బలోపేతం చేసేందుకు వీలీడ్ ప్రోగ్రామ్ ద్వారా కృషి చేస్తున్నామని వీలీడ్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మల్లీశ్వరి అన్నారు.శుక్రవారం రోజున బోస్కో సేవా కేంద్ర, యాత్ర సంస్థల సంయుక్త నిర్వహణలో మహిళల జీవనశైలి – ఆరోగ్యం, పరిశుభ్రతపై యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన మల్లీశ్వరి మాట్లాడుతూ మహిళలు ముఖ్యంగా ఆరోగ్యం విషయంలో చాలా అవగాహన కలిగిఉండాలని ఇందుకోసం బోస్కో సేవా కేంద్రం, యాత్ర సంస్థల ద్వారా ఈ మండలంలో పనికేబిస్తున్నామని అన్నారు.మహిళలు ముఖ్యంగా స్థానిక ఆశా మరియు అంగన్వాడీ సిబ్బంది సేవలు సద్వినియోగం చేసుకోవాలని గర్భిణీ స్త్రీలు, బాలింతలు సరైన పౌష్టికాహారం తీసుకోవాలని అన్నారు.యాత్ర సంస్థ డైరెక్టర్ సురుపంగ శివలింగం మాట్లాడుతూ మహిళా సమగ్ర సాధికారత కోసం అందరు కలిసి రావాలని సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ రంగాలలో సైతం సమానవాట కోసం కృషి జరగాలని అన్నారు. ఎస్ మంజుల, మాధవి, శ్రీలత, శోభ, లతో పాటు సుమారు డెబ్బై ఐదు మంది మహిళలు పాల్గొన్నారు.



## దూది వెంకటాపురంలో కామ్రేడ్ నీల అర్జున్ ప్రథమ వర్ధంతి!

- నివాళులర్పించిన కుటుంబ సభ్యులు,ప్రజా సంఘాల నాయకులు!



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే23:** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం దూది వెంకటాపురంలో ఐఎఫ్టియు, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా నాయకులు కామ్రేడ్ నీల అర్జున్ ప్రథమ వర్ధంతి సభ ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య అధ్యక్షతన ఘనంగా జరిగింది.ముందుగా అర్జున్ స్మారక స్థూపంపై సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్ జెండాను ఆవిష్కరించారు.అమర వీరులకు రెండు నిమిషాలు సంతాప సూచకంగా మౌనం పాటించి జోహార్లు అర్పించారు.అనంతరం జరిగిన సభలో అఖిల భారత రైతు.కూలీ సంఘం (ఏ ఐ కే ఎం ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్ష పతి, సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్ లు మాట్లాడుతూ,కామ్రేడ్ నీల అర్జున్ పార్టీ పట్ల విశ్వాసంగా పనిచేశాడని, వృత్తి రీత్యా భవన నిర్మాణ కార్మికునిగా జీవితాన్ని కొనసాగిస్తూనే ప్రజా ఉద్యమాలలో మొక్కవోని ధైర్యంతో గురుతరమైన బాధ్యతను తూచా తప్పకుండా నిర్వర్తిస్తూ, కళాకారునిగా తన గళాన్ని అనేక సందర్భాలలో ప్రజల ముందు ప్రదర్శించాడని కొనియాడారు.నేడు కేంద్రంలో ఉన్న బీజేపీ మోడీ,అమిత్ షా ప్రభుత్వం కార్పోరేట్ శక్తులతో కమిట్మెంట్ అయి, నక్సలైట్ అన్నలను చంపుతానని, దేశాన్ని, దేశ సంపదను కార్పోరేట్ సంస్థలకు భాజాప్తిగా దోచిపెడతామని చెప్పడమంటే ఈ దేశం,ప్రజల పట్ల ఉన్న విశ్వసనీయత ఎవరి ప్రయోజనాల కోసమో తేటతెల్లం అవుతుందని అన్నారు. ప్రజా సంఘాల నాయకులు మారుజోడు సిద్దేశ్వర్,చిర బోయిన కొమురయ్య, గడ్డం మంకయ్య మామిడాల బాల మల్లేష్, ఎర్ర మల్లేష్,కొంగర సాయిరాం, గడ్డం యాదగిరి కుటుంబ సభ్యులు నీల జీవిత భాగస్వామి నీల అంజమ్మ, అల్లుడు ఉచంతల బాబు, కుమార్తెలు పాల్గొన్నారు.

## భువనగిరిలో రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదినోత్సవ వేడుకలు

- పేదలకు రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేసిన పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్,మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే23:** తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల మరియు సినీటోగ్రాఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదినం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్ర ప్రభుత్వం ఏరియా ఆసుపత్రిలో 23వ వార్డు మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో పేదలకు రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ ,మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ పాల్గొని పేదలకు రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేసి మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేద ప్రజలు ఆపదలో ఉంటే తానే ఆపదలో ఉన్నట్లుగా భావించి అనునిత్యం ప్రజల మధ్య పేద ప్రజలకు సేవలు చేస్తూ ఎంతోమంది పేద విద్యార్థులను ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా ఉన్నతమైన చదువులు చదివించి డాక్టర్లను ఇంజనీర్లను పైలెట్లను చేసిన ఘనత కోమటిరెడ్డి వెంకటరెడ్డికి దక్కుతుందని అన్నారు. ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధిలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాత్ర కీలకమని అన్నారు. మహాత్మ గాంధీ యూనివర్సిటీ,బ్రాహ్మణవెల్ల ప్రాజెక్ట్, శ్రీశైలం సొరంగం పనులు, బీబీనగర్ ఏమ్స్ ఆస్పత్రి కోసం ఎంపీగా ఉన్న సమయంలో 1300 కోట్లు నిధులు తీసుకొని వచ్చి ఆసుపత్రిని అభివృద్ధి చేయించడం జరిగింది.రాష్ట్రంలో అనేక రోడ్లును ఫోర్ లైన్లుగా మార్చి గౌరెల్లి టు భద్రాచలం వయా చత్తీస్గఢ్ రోడ్లు వేయించడం మండల కేంద్రాలకు ఆర్ అండ్ బి శాఖ ద్వారా డబల్ రోడ్డు గ్రామీణ ప్రాంతాల రవాణా సౌకర్యం సులభంగా చేసిన ఘనత కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి వారికి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆశీర్వాదంతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో మరి ఉన్నతమైన పదులను అలంకరించాలని ఆ భగవంతుని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కైరవకొండ వెంకటేష్, రాచమల్ల రమేష్, శిగ నరేష్ గౌడ్, రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి పిట్టల బాలరాజ్, పల్లెర్ల యాదగిరి, దాసరి మధు, గ్యాస్ చిన్న బండారు రవివర్ధన్, డాకురి ప్రకాష్ ,చిన్నగారి బలరాం, జువ్వాడి శ్రీధర్ గౌడ్, రషీద్, షానూర్ బట్టు మహేందర్, లింగం, సత్తి, సాయి, ప్రభాకర్, గంగారం, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదంలో గాయపడిన సంఘపాక నవీన్‌ని పరామర్శించిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే23:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన సంఘపాక శివయ్య కుమారుడు సంఘపాక నవీన్ తన ద్విచక్ర వాహనంపై హైదరాబాద్ కి రోడ్డు మార్గంలో ప్రయాణం చేస్తుంటే ఎదురుగా వస్తున్న కార్ డీ కొట్టడంతో ఛాతీలో ఎముకలు విరిగి ఊపిరితిత్తులకి తాకడంతో తీవ్ర గాయాలయ్యాయి . ప్రస్తుతం మేడిపల్లి లోని కాకతీయ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు . విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఐసియూలో ఉన్న సంఘపాక నవీన్ ని చూసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు . అనంతరం సంఘపాక నవీన్ కి వైద్యం అందిస్తున్న వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు . సంఘపాక నవీన్ కి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ.

# మండల కేంద్రంలో రాయితీపై జీలుగు విత్తనాలు

● మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్



**తొలి అక్షరం/నర్సింహులపేట మే 23:** మండలం కేంద్రంలోఆగ్రో రైతు సేవ కేంద్రం, నరసింహుల పేట మరియు ఆగ్రో సేవ కేంద్రం, జయపురం నందు సబ్సిడీపై జీలుగు విత్తనాలు లభిస్తున్నాయనిమండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్ తెలిపారు శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ . 30 కేజీల బస్తా రూపాయలు 2137/-. ఒక బస్తా రెండున్నర ఎకరాలకు సరిపోతుంది. కావలసిన రైతులు ఆధార్ కార్డు జిరాక్స్ మరియు భూమి పాస్బుక్ జిరాక్స్ తో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులును సంప్రదించగలరని రైతులను కోరారు మండలంలో అగ్రో రైతు సేవా కేంద్రం, జయపురం మరియు ఆగ్రో రైతు సేవా కేంద్రం, నర్సింహులపేట నందు జిలుగు విత్తనాలు లభిస్తాయని ఈ అవకాశాన్ని రైతులు చదివినియోగం చేసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఆగ్రో ఏజెంట్ నరసింహారెడ్డి తోపాటు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# సిరిపురంలో ప్రజా వాటర్ ప్లాంటును మరమత్తు చేసి అందుబాటులోకి తీసుకురావాలి: సిపిఎం



**తొలి అక్షరం/రామన్నపేట మే 23:** సిరిపురం గ్రామ పంచాయంతి పరిధి ఏడో వార్డులో ఉన్న మంచినీటి ప్లాంటును మారామత్తు చేయించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బల్గురు అంజయ్య ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. సిపిఎం సిరిపురం గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీఓ యాకుబ్ నాయక్ కు వినతి పత్రం అందజేసిన అనంతరం మాట్లాడుతూ గ్రామ ప్రజల ప్రయోజనార్థం ఎహ్.పి.సి.ఎల్ కంపెనీ వారి సహకారంతో నిర్మించిన వాటర్ ప్లాంటూ గత రెండు సంవత్సరాలుగా చెడిపోయి నిరూపయోగంగా మారడంతో ఏడవ వార్డు,పరిసర ప్రాంత ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లి నీటిని కొనుక్కొని తాగాల్సిన దుస్థితి ఏర్పడింది.వృద్దులు, వికలాంగులు దూరం వెళ్లి నీరు తెచ్చుకునే పరిస్థితి లేక ఉప్పు నీటినే తాగాల్సిన పరిస్థితి ఏర్పడిందని వెంటనే పంచాయతీ రాజ్ నుండి నిధులు విడుదల చేసి ప్లాంటును మారామత్తు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి, నాయకులుదోమలపల్లి నర్సింహా,మోటే స్వామీ, షరీఫ్, మిర్యాల నర్సింహా, రాజు పాల్గొన్నారు.

# హిందూ స్మశాన వాటికలో శివుని విగ్రహం ఆవిష్కరణ

**తొలి అక్షరం/కాజిపేట్ మే24:** కాజిపేట్ మండలం మడికొండలో పెట్టెం సాంబయ్య ఆధ్వర్యంలో 46వ డివిజన్ లో హిందూ స్మశాన వాటికలో విగ్రహం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక 46వ డివిజన్ కార్పొరేటర్ మునిగాల సరోజన కరుణాకర్ ఆవిష్కరించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ హిందూ మతంలో శివుని స్మశాన వాటికకు శివుడు అధిపతి అని అమ్ముతారు త్రిమూర్తులలో లయకారుడు క్రమ సృష్టి చేస్తాడు విష్ణు పోషిస్తారు శివుడు లయకారుడు స్మశానం అనేది జీవితంలో చివరి స్థానం అందుకే శివుడు అక్కడ ఉంటాడని కరుణించిన వారి ఆత్మలకు ముఖ్య మార్గం చూపిస్తారు అని అన్నారు. స్మశాన వాటికకు సుమారు 50 లక్షల తో టెండర్లు పిలవడం జరిగిందని త్వరలోనే అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్, పి.ఎసి.ఎస్ డైరెక్టర్ దువ్వ శ్రీకాంత్, కాంటెస్ట్ కార్పొరేటర్ వస్కుల శంకర్, బొల్లికొండ వినోద్ కుమార్, నర్మెట్ట బిక్షపతి, వస్కుల నాగరాజు, మాజీ మెట్టుగుట్ట చైర్మన్ అల్లం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# టిబి రోగస్తులు భయపడాల్సిన అవసరం లేదు

● షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"

● షాద్ నగర్ ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో టిబి రోగులకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ ● టిబి అలర్ట్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కిట్లు అందజేత





**తొలి అక్షరం/షాద్ నగర్, మే 23:** పూర్వం క్షయ (టీబి) వ్యాధి అంటే కచ్చితంగా చనిపోతామన్న భయం ఉండేదని, కానీ ఇప్పుడు టీబి పేషెంట్లకు ఎలాంటి భయం అవసరం లేదని మంచి పౌష్టికాహారం తీసుకుని మందులు వాడితే క్షయ వ్యాధి తగ్గిపోతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో టీబి అలర్ట్ ఇండియా ఆధ్వర్యంలో టీబీ పేషెంట్లకు న్యూట్రిషన్ కిట్లను ఎమ్మెల్యే శంకర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమం షాద్ నగర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి సారద్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. టిబి వ్యాధిగ్రస్తులకు తెలంగాణ ప్రభుత్వం మంచి ఖరీదైన మందులను ఉచితంగా అందజేయడంతో పాటు ప్రతి రోగికి ప్రతి నెల పోషకాహారం కోసం ప్రతి పేషంట్ యొక్క అకౌంట్లో వెయ్యి రూపాయలు జమ చేస్తుందని అన్నారు. క్రమం తప్పకుండా మందులు తీసుకున్నట్టయితే వారి ఆరోగ్యాలు మెరుగుపడతాయని అన్నారు. టీవీ అలర్ట్ ఆఫ్ ఇండియా స్వచ్చంద సంస్థ అందజేస్తున్న ఈ కిట్లను పేషెంట్లు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. సంస్థ పంపిణీ చేస్తున్న న్యూట్రిషన్ కిట్లలో మూడు కిలోల గోధుమపిండి మూడు కిలోల బియ్యం ఒక కిలో కందిపప్పు ఒక కిలో పల్లీలు మరియు అరకిలో బెల్లం ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. క్షయ వ్యాధి లక్షణాలను డాక్టర్ విజయలక్ష్మి వివరిస్తూ.. రెండు వారాలకు మించి దగ్గు జ్వరము మరియు రాత్రిపూట చెమటలు పట్టడం బరువు తగ్గడం చాతిలో నొప్పి ఉన్నట్లయితే వారికి క్షయ వ్యాధి ఉండవచ్చని అన్నారు. ఈ లక్షణాలు ఉన్నవారు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి తెమడ పరీక్ష చేసుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా ఎక్స్ రే కూడా తీసుకోవచ్చని దీనివల్ల రోగం ఉందా లేదా నిర్ధారించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి ఇంచార్జ్ డాక్టర్ విష్ణు వైద్యాధికారులు హెల్త్ ఎడ్యుకేటర్ జి శ్రీనివాసులు మార్కెట్ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి టిబి సూపర్వైజర్లురవికుమార్ షఫీ సంధ్య ఆరోగ్య సిబ్బంది అన్వర్ లింగం గౌస్ ఆశాలు పాల్గొన్నారు.

# గునిగంటి బుచ్చాలు దశ దిన కర్మకు హాజరై నివాళు లర్పించిన మహబూబాబాద్ జిల్లా ప్రముఖులు



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 23:** మహబూబాబాద్ జిల్లాలో అందరికి సుపరిచితులు గునిగంటి రాజన్న సిపిఎం పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు, గునిగంటి జగన్ మహబూబాబాద్ జిల్లా నాయకులు, గునిగంటి మోహన్ సిపిఎం పార్టీ మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యులు, గునిగంటి కమలాకర్ డోర్నకల్ నియోజక వర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తండ్రి గునిగంటి బుచ్చాలు ఇటీవల పరమపదించిగా శుక్రవారం దశ దిన కర్మ సందర్భంగా స్వగ్రామం గుండంరాజుపల్లి గ్రామానికి వెళ్లి వారి చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి గునిగంటి సోదరులకు నూతన వస్త్రాలు బహుకరించిన మరిపెడ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి, మహబూబాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య, మహబూబాబాద్ అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం, మహబూబాబాద్ జిల్లా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కామ సంజీవ రావు, ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సిపిఎం నాయకులు పాలబిందెల మల్లయ్య, మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ తథితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**తొలి అక్షరం/నరసింహుల పేట మే 23:** మండలంలోని పెద్ద నాగారం స్టేజి గ్రామపంచాయతీలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ కార్యక్రమం నర్సింహులపేట మండలం పెద్ద నాగారం స్టేజ్ గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు శుక్రవారం గ్రామంలోని విజ్ఞాన్ స్కూల్ దగ్గర్లో గ్రామ పార్టీ అధ్యక్షులు రమేష్ అధ్యక్షతన డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రనాయక్ ఆదేశాలను సారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ చూశాను సూచన మేరకు బాధితులు అసనాబాధ రమేష్ యశోద లకు చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రతి పేద కుటుంబానికి అండగా నిలిచి ఉంటుందని వారు తెలిపారు గ్రామాన్ని మరింత అభివృద్ధి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో చేస్తామని వారు భరోసా కల్పించారు ఇప్పటికే అనేక రకాల సంవత్సర కాలంలోనే గ్రామాన్ని అభివృద్ధి చేశామని మరికొద్ది రోజుల్లోనే పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని వారు భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ బబ్బ సోమిరెడ్డి మాజీ ఉపసర్పంచ్ కొమ్ము అనిల్ కాంగ్రెస్ నాయకులు బొబ్బ అశోక్ రెడ్డి మోహిన్ రెడ్డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు





# యాదగిరిగుట్ట సీఐగా బదిలీపై వచ్చిన శ్రీనివాస నాయుడుని సన్మానించిన మహిళా నాయకులు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే23:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట నూతనంగా వచ్చిన సిఐ శ్రీనివాస నాయుడుని సన్మానించిన మహిళ నాయకురాలు టౌన్ మహిళా అధ్యక్షురాలు గుండు జ్యోతి గౌడ్ గుండు పారిజాత గౌడ్ ఝూన్సీ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ టౌన్ మైనార్టీ అధ్యక్షులు మొహమ్మద్ సలాం సోషల్ మీడియా కన్వీనర్ గుడ్ల నరేష్ కుమార్ ఆలేరు నియోజకవర్గ అసంఘటిత కార్మికుల చైర్మన్ మహమూద్ తదితరులు శాలువాతో సిఐ శ్రీనివాస నాయుడుని సన్మానించడం జరిగింది.

# విద్యుత్ అంతరాయం కాకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి: ఏఈ పాండు నాయక్



**తొలి అక్షరం/నర్సింహులపేట మే 23:** మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలకు రైతులకు విద్యుత్ అంతరాయం కలగకుండా ఎల్లప్పుడూ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని ఏ ఈ పాండు నాయక్ సిబ్బందికి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని విద్యుత్ అంతరాయం కలగకుండా ఓవర్ లోడ్ నియంత్రిస్తూ ప్రజలకు ఎలాంటి కరెంటు ఇబ్బందులు తలెత్తకుండా నూతనంగా 63 కె వి ఏ ట్రాన్స్ఫర్ ను మండల కేంద్రంలో అమర్చడం జరిగిందని దీని ద్వారా మండల కేంద్రంలో విద్యుత్ సమస్య తీరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లైనిస్పెక్టర్ కిషన్ లైన్మెన్ చలమయ్య జేఎల్ఎం సుధాకర్ సిబ్బంది సైదులు తదితరులు పాల్గొన్నారు.

# కూరెల్ల కిష్టయ్య కుమారుని పెండ్లిలో పాల్గొన్న 1990 బ్యాచ్ విద్యార్థులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే23:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో కారోబార్ కూరెల్ల కిష్టయ్య కుమారుని పెండ్లిలో పాల్గొన్న క్లాస్ మెంట్స్1990 బ్యాచ్ విద్యార్థులు,ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ,భారతీయ జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, క్లాస్మేట్స్ కోల శ్రీనివాస్, తుమ్మల నర్సిరెడ్డి, సుధాకర్ రెడ్డి, కందడి రఘునాథ్ రెడ్డి, సారయ్య, సిహెచ్ శీను, లోడి శీను, తదితరు పాల్గొన్నారు.

# తడిసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన నెక్కొండ తహసిల్దార్ రాజ్ కుమార్





**తొలి అక్షరం/నెక్కొండ మే 23:** వరంగల్ జిల్లా ఉన్నతాదికారుల ఆదేశాల ప్రకారం నెక్కొండ మండల తహసీల్దార్ రాజకుమార్ , ఏవో నాగరాజు , ఏపీఎం శ్రీనివాస్ ,వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు సందర్శించి గత రెండు మూడు రోజుల క్రితం పడిన వర్షానికి బాగా తడిసిన ధాన్యం వివరాలు తీసుకోవటం జరిగింది. రైతులు నష్టపోకుండా అట్టి ధాన్యం బాయిల్డ్ రైస్ మిల్లులకు పంపే విధంగా చూడాలని, తెలియజేయటం జరిగింది. తడిసిన ధాన్యం వివరాలు 1) నెక్కొండ 38 ఎం టి ఎస్ 2) చంద్రుగొండ 20 ఎంటిఎస్3)దీక్షకుంట 12 ఎం టి ఎస్ 4)అప్పలరావుపేట 27 ఎం టి ఎస్ మొత్తం 97 ఎం టి ఎస్ పై నివేదికను జిల్లా అధికారులకు నివేదించటం జరిగింది.

# కల్తీ ఎరువులు అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు

**● ప్రస్తుత వాతావరణ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి ● కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాలలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు ● ధాన్యం కొనుగోళ్లు, రవాణా వేగవంతం చేయాలి ● జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్... అద్వైత్ కుమార్ సింగ్**



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 23:** జిల్లాలో కల్తీ ఎరువులు, అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని,ప్రస్తుత వాతావరణ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని,కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాలలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు, చేయడం జరిగిందని,ధాన్యం కొనుగోళు ,,రవాణాలో వేగవంతం చేయాలన్నారు జిల్లా కలెక్టర్,శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ మొదటి అంతస్తులోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి జిల్లాలోని అందరూ మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, వ్యవసాయ శాఖ అధికారులు, పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, సంబంధిత అధికారులతో, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి, జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ సుధీర్ రామ్నాథ్ కేకన్ తో కలిసి జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎరువులను అధిక ధరలకు అమ్మితే, కల్తీ ఎరువులను సరఫరా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, హెచ్చరించారు,ఎరువుల షాపులలో లైసెన్స్, స్టాక్ రిజిస్టర్, బిల్ రిజిస్టర్, యూరియా, డిఏపి, తదితర పురుగుల మందులు ఫర్టిలైజర్స్ స్టాకులను సీడ్స్ డీలర్స్ పక్కాగా మెయింటైన్ చేయాలని, లేనిపక్షంలో సంబంధిత వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు, మండల గ్రామస్థాయిలలో ప్రత్యేక స్పెషల్ టాస్క్ ఫోర్స్ కమిటీ లు నిరంతరం నిఘా, తనిఖీలు చేయడం జరుగుతుందని అన్నారు, ప్రస్తుత వాతావరణ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రధాన కార్య స్థానం లోనే ఉండాలని, ఇలాంటి విపత్తుకర సంఘటనలు వచ్చిన ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని, ముందస్తు ప్రణాళిక ప్రకారం వాగులు, చెరువులు, వంకలు, తదితర ప్రదేశాలను సందర్శించాలని,గత వరదల నేపథ్యంలో జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు, వాతావరణ పరిస్థితుల కారణంగా ఏదైనా సహాయక చర్యలు అవసరం అయితే,,జిల్లా కలెక్టరేట్ లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ టెలిఫోన్ నెంబర్, 7995074803 లో సంప్రదించాలని ఆయన కోరారు,జిల్లాలో ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ఇప్పటికే క్షేత్రస్థాయిలో అన్ని విభాగాల అధికారులు తాసిల్దారులు పనిచేయడం జరుగుతుందని, రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యాన్ని తరలించాలని, సూచించారు,వర్షాలు పడే అవకాశం ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని వసతులు కల్పించాలని, రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు, రెండు మూడు రోజుల్లో జిల్లాలోని లక్ష్యం పూర్తిచేయాలని ఆదేశించారు, గత రాబోయే రెండు మూడు రోజుల్లో వర్షాల సూచన ఉన్నందున స్థానిక మండల అధికారులు రైతులకు మీడియా మిత్రులకు సమాచారం అందిస్తూ అప్రమత్తంగా ఉండాలని కోరారు,సూపర్డెంట్ ఆఫ్ పోలీస్, సుధీర్ రామ్నాథ్ కేకన్ మాట్లాడుతూ జిల్లాలో కల్తీ ఎరువులు అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సంబంధిత అధికారులతో సమన్వయంతో పని చేస్తామని అన్నారు, ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృశ్య గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు,జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఫోన్ నెంబర్ 8712656922 లో సంప్రదించాలని ఆయన సూచించారు, పోలీస్ యంత్రాంగం కల్తీ ఎరువులు, వాతావరణ పరిస్థితులు, ధాన్యం కొనుగోలు, అన్ని అంశాలపై సంబంధిత అధికారులతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు, ఈ సమావేశంలో జెడ్పి సీఈవో పురుషోత్తం, డిఆర్డిఓ పిడి మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డిఎవో విజయనిర్మల, డిపిఓ హరిప్రసాద్, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, డిహెచ్ఓ మరియన్న, ఏడి ఎస్ఎల్ఆర్ నరసింహమూర్తి, గ్రౌండ్ వాటర్ వేముల సురేష్, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, అన్ని మండల కార్యాలయాల నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి హాజరైన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**తొలి అక్షరం/రామన్నపేట మే 23:** రామన్నపేట మండలం జనంపల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీ మల్లికార్జున గొల్లకేతమ్మ సమేత భ్రమరాంబిక కళ్యాణ మహోత్సవానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య కమిటీ సభ్యులు టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు కొసమెరుపు ఏమనగా ప్రజా ప్రతినిధులు మండ లానికి వస్తే ఆర్గనైజర్స్ రిపోర్టర్స్ కి ఎలాంటి ఇంటిమేషన్ ఇవ్వకపోవడం.

## ఎమ్మెల్యే పిఏ నరేష్ తల్లి మృతి

**- నరేష్ తల్లి అంతిమయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్**





**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 23:** కేసముద్రం మండలం, నారాయణపురం గ్రామం,పీక్ల తండా వాసి ఎమ్మెల్యే పిఆర్వో గుగులోతు నరేష్ మాతృమూర్తి గుగులోతు భిక్కి అనారోగ్యం తో మృతి చందగా వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మహబూబాబాద్ శాసన సభ్యులు డాక్టర్ మురళి నాయక్ అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపి వారికి ఎల్లవేళలా అండగా ఉంటానని మనోధైర్యం కల్పించారు.వారితో పాటు మండల నాయకులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.


## బొడ్రాయి మహోత్సవంలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**తొలి అక్షరం/రామన్నపేట మే 23:** రామన్నపేట మండలం లక్ష్మాపురం గ్రామంలో బొడ్రాయి మహోత్సవ కార్యక్రమంలో నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పాల్గొని గ్రామ ప్రజలను చల్లగా చూడాలని భగవంతుని ప్రార్థించినారు లక్ష్మాపురం మాజీ సర్పంచ్ బత్తుల శంకరయ్య టిఆర్ఎస్ జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం బత్తుల వెంకన్న పాల్గొన్నారు



# పక్కా ఇళ్లకు బిఆర్ఎస్ ఎగనామం..!

**● కాంగ్రెస్ వచ్చాకే ఇందిరమ్మ గృహాల నిర్మాణం.. ● షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" ● మొగలిగిద్దలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన ● జయమ్మకు నాడు భరోసా - నేడు ఇచ్చేశా ● పేదరాలికి ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**





**తొలి అక్షరం/షాద్ నగర్, మే 23:** నిరుపేదలు పక్కా ఇండ్ల కోసం పరితపిస్తుంటే బిఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్లు ప్రజలకు పంగనామాలు పెట్టిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే ఇందిరమ్మ గృహాల నిర్మాణం కోసం పేదలు తహతహలాడుతున్నారని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం ఫరూక్ నగర్ మండలం మొగలిగిద్ద గ్రామంలో జరిగిన ఇందిరమ్మ గృహాల శంకుస్థాపన కార్యక్రమాలకు ఎమ్మెల్యే శంకర్ ఎంపీడీవో బన్సీలాల్ తదితర సిబ్బంది కాంగ్రెస్ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గత ఎన్నికలకు ముందు గ్రామంలో పర్యటించినప్పుడు జయమ్మ వెంకటయ్య అనే దంపతుల ఇంటి పరిస్థితి చూసి ప్రభుత్వం వస్తే తప్పకుండా ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తానని ఎమ్మెల్యే శంకర్ భరోసా ఇచ్చారు. ఆనాడు గ్రామాల్లో పర్యటించే సమయంలో జయమ్మ ఇంటి పరిస్థితి ఒక కవర్ కప్పుకొని ఇద్దరు ఆడపిల్లలతో తాత్కాలిక గుడారంలో బిక్కుబిక్కుమంటూ ఉందని ఆమె పరిస్థితి చూసి జాలిపడి అప్పట్లో ఆర్థిక సాయం చేయడం జరిగిందన్నారు. ఆనాడే ప్రభుత్వం వస్తుందని పేదలకు ఇందిరమ్మ గృహాలు ఇస్తామని చెప్పినట్లు గుర్తు చేశారు. అందుకే ఈరోజు అధికారులతో తరలివచ్చి మొగలిగిద్దలో మొట్టమొదట జయమ్మ ఇంటికి ముగ్గు పోసి గృహ నిర్మాణాన్ని ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే శంకర్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం పదేళ్లపాటు ప్రజలను మభ్యపెట్టి ఒక్క పక్క గృహం కూడా ఇచ్చిన పాపాన పోలేదని ప్రజలు ఎన్నో ఎదురుచూపులు చూసారని కానీ గత ప్రభుత్వాలు కనికరం చూపలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చాక పేదల బాధలను అర్థం చేసుకొని ఏడాదిలోపే నిర్ణయం తీసుకొని ఇప్పుడు గ్రామాల్లో ఇందిరమ్మ గృహాలను మొదటి విడుతలో మంజూరు చేశామని అన్నారు. ఇంకా అనేక విడతలుగా ఇందిరమ్మ గృహాలను మంజూరు చేసి చివరకు నిరంతరం ఇందిరమ్మ గృహాలను ఇచ్చే ప్రక్రియ చేపడతామని అన్నారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొగలిగిద్ద గ్రామాన్ని సందర్శించి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారని గుర్తు చేశారు. గ్రామంలో కోట్ల రూపాయలు వెచ్చించి అటు విద్యాభివృద్ధికి, గ్రామ మౌలిక సదుపాయాలకు తదితర అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. మొగలిగిద్ద ఎంతో పెద్ద ఊరని ఈ ఊరిని అన్ని విధాల అభివృద్ధి చేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు వెన్నుదన్నుగా నిలవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బన్సీలాల్, సెక్రటరీ తేజస్విని, మాజీ జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు కోట్ల శ్రీశైలం, శ్యాంసుందర్, శివలింగం, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు అంబటి రాజు, రాయికల్ సురేందర్, హాజీ, గిరిని పాషా, ర్యాకల వెంకటేష్, డీలర్ మల్లేష్, సుదర్శన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేటలో ఘనంగా కోమటిరెడ్డి జన్మదిన వేడుకలు

**తొలి అక్షరం/రామన్నపేట మే 23:** రాష్ట్ర రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి . కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలను రామన్నపేట మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో సుభాష్ సెంటర్లో వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సందర్భంలో కేక్ కట్ చేసి అందరు కార్యకర్తలు మిఠాయి పంపిణీ చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది అదేవిధంగా స్థానిక ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు రామన్నపేట వలిగొండ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సీరిగిరెడ్డి మల్లారెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్ జిల్లా కాంగ్రెస్ నాయకులు పున్న రమేష్ జీనుకాల ప్రభాకర్ వనం చంద్రశేఖర్ దొమ్మాటి లింగారెడ్డి వెల్లంకి గ్రామ శాఖ అధ్యక్షులు ఐటిపాముల పెద్దులు సూరారం గ్రామ శాఖ అధ్యక్షులు సైదులు యాదవ్ గంపల రామచంద్రారెడ్డి అయ్యారపు నర్సిరెడ్డి చలమల్ల లింగారెడ్డి మచ్చేందర్ ఎండి అక్రమ్ ఎండి రహాన్ సాగర్ల సైదులు యాదవ్ నాసర్ కుమార్ కోట సుధాకర్ గురుజాల అంజిరెడ్డి కేశవదాసు వెంకటేశం జిఎస్ యాదవ్ కొత్త పెల్లి అబ్రహం కుమార్ ఎండి రిజ్వాన్ లేంకల ప్రవీణ్ మేడి సాయిలు గురుకు శివ వెంకటేశం పెద్దగోని వెంకటేశం అమర్ దాసిరెడ్డి వెంకటరమణారెడ్డి కొమ్ము శేఖర్ గుజ్జుల ప్రసాద్ మెట్టు శంకరయ్య గోసుల ప్రసాద్ లవణం సాయి రాజు తదితరులు పాల్గొనడం జరిగింది









## తొర్రూర్ మున్సిపాలిటీకి కొత్త జెసిబి రెండు స్వచ్ఛ ఆటోస్ వాటర్ ట్యాంకర్

**● మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) మే 23:** మున్సిపాలిటీకి కొత్త జెసిబి రెండు స్వచ్ఛ ఆటోస్ వాటర్ ట్యాంకర్ కొనుగోలు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ. ఫిఫ్టీన్ ఫైనాన్స్ నిధులతో నూతన జెసిబిని రెండు స్వచ్ఛ ఆటోస్ ఒక వాటర్ ట్యాంకర్ స్పెషల్ ఆఫీసర్ మరియు అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోపో ఆమోదం పొందిన తర్వాతనే జెసిబి స్వచ్ ఆటోస్ వాటర్ ట్యాంకర్ కొనుగోలు చేసినట్లు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంగిల్ కటింగ్ పైప్లైన్ల లీకేజీలు మరియు డంపింగ్ యార్డ్ నిర్వహణకు కచ్చా డ్రైన్ మరియు నూతన పైపులైన్ నిర్వహణకు ఉపయోగపడుతుందని జెసిబి ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. వీటిని సిడిఎం ఏ అప్రూవల్ పొందిన హాకా నుండి కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేతుల మీదుగా వీటిని ప్రారంభించనున్నట్లు తెలిపారు ప్రతి ఒక్కరూ మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని అన్నారు. రానున్న రోజుల్లో మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రంజిత్. మేనేజర్ కట్ట స్వామి. హెల్త్ అసిస్టెంట్ రాజు. సీనియర్ అసిస్టెంట్ రాజయ్య. పట్టాభి కనకరాజు. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## ఆలేరులో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పుట్టినరోజు వేడుకలు

**- ఆలేరు మైనారిటీ సేల్ మండల అధ్యక్షులు ఎండీ బాబా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే23:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం కేంద్రంలో ఆలేరు మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ బాబా శు క్రవారం రోజున మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదినం సందర్భంగా ఆలేరు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కేక్ కట్చేసి కాంగ్రెసు పార్టీ మైనారిటీ నాయకులు,కాంగ్రెసు పార్టీ నాయకులు,కార్యకర్తలు శుభాకాంక్షలు తెలుపుకుంటు కేక్ ఒకరికి ఒకరు ఇచ్చిపుచ్చుకున్నారు.

## ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కల నెరవేరేబోతుంది ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేశారు

- చటాన్ పల్లి రైల్వే గేట్ కష్టాలు తీరబోతున్నాయి
- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్కి ప్రత్యేక ధన్యవాదాలు
- షాద్ నగర్ మున్సిపాలిటీ చటాన్ పల్లి రైల్వే బ్రిడ్జి ( వై జంక్షన్ ) నిర్మాణానికి 189 కోట్లు కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం
- కాంగ్రెస్ సర్కార్ వచ్చింది ప్రజల్లో ఆనందం తెచ్చిందికాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అమ్మ పురం శేఖర్ గౌడ్



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 23:** ఈ సందర్భంగా రేపు ఉదయం 9:00 గంటలకు మాజీ కౌన్సిలర్ చేగూరి రాజేందర్ రెడ్డి ( పెద్ద రాజు ) ఆధ్వర్యంలో గౌరవ శాసన సభ్యులు మన వీర్లపల్లి శంకర్ కి సన్మాన కార్యక్రమం ఉంటుంది.కావున పట్టణ కాంగ్రెస్ కార్యకర్తలు, కాలనీ వాసులు అందరూ చటాన్ పల్లి రైల్వే బ్రిడ్జి గేటు వద్దకి ఉదయానే వచ్చి సన్మాన కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేయాలని మనవి.కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అమ్మ పురం నాయకుడు శేఖర్ గౌడ్

## ఎమ్మెల్యే శంకర్‌ను కలుసుకున్న షాద్ నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 23:** షాద్ నగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసిపి) గా బదిలీపై ఇక్కడికి వచ్చి బాధ్యతలు స్వీకరించిన లక్ష్మీనారాయణ స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఏసీబీ తన పరిచయాన్ని చేసుకున్నారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శాంతిభద్రతల పర్యవేక్షణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఈ ప్రాంతంలో ప్రజలకు ఎప్పుడు ఏ అవసరమైన పోలీసు శాఖ తరపున సత్వర సేవలు అందజేయాలని సూచించారు.



## ఆకాంక్ష హనుమత్ జయంతి సేవలు

- పురోహితులకు గొడుగులు నూతన వస్త్రాలు అందజేత



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు), మే23:** హనుమత్ జయంతి ని పురస్కరించుకుని గురువారం సాయంత్రం శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు పాలపర్తి సంధ్యారాణి విద్యానగర్ లో మరియు ఆడికెమెట్ హనుమంతుని దేవాలయం లో పురోహితులకు నూతన వస్త్రాలు, చెప్పులు,గొడుగులు, మంచి నీళ్ల సీసాలు ,దక్షిణ అంద చేశారు.ప్రతి సంవత్సరము వైశాఖ మాసంలో పేదలకు,అర్చకులకు వీటిని అందచేస్తామని అన్నారు. హనుమత్ జయంతి ని పురస్కరించుకుని హనుమాన్ దేవాలయం లో వస్త్రాలు తదితర వస్తువులు అందచేశారు. మన ఆచారాలు ముందు తరాలవారికి తెలియాలని ,అందుకు విశేషమైన రోజులలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వేణు గీతిక,రమణ,భాస్కర శర్మ తదితరులు పాల్గొన్నారు.


## ఓ శ్రామిక జీవి



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి.సైదులు), మే23:** ప్రకృతి వైపరీత్యమై కాటేసినా రుధిరాన్ని చెమటధారలుగా మార్చి అధైర్య పడని నడకలతో బీడుబడిన భూముల్లో పచ్చని పైరులను పండించిన ఓ కృషీవల నీకు వందనాలు ఓ శ్రామిక జీవి.అర్ధరాత్రి అపరాత్రి అనక రోగమొచ్చినా నొప్పులొచ్చినా. చట్టమొచ్చినా పక్కమొచ్చినా.పచ్చని పైరు గొంతెండిన ప్రతిసారి గొంతు తడుపతూ కోత కోసే సమయానికి అనుకోని అతిధిలా వడగళ్ల.వాన వచ్చి చేతికి వచ్చిన పంటను మింగేసి నప్పుడు కన్నీళ్ళను కను రెప్పల మాటున దాచుకొని నివ్వురు గప్పిన నిప్పులా ఉన్న నీకు వందనాలు ఓ శ్రామిక జీవి.ఆరుగాలం కష్టించి పంటను కంటికి రెప్పలా కాపాడుకొని పంటనంతా విపణికి తరలిస్తే అధికారుల నిర్లక్ష్యంతో లారీల కొరత,గన్నీ సంచుల కొరత వల్ల ధాన్యం కాంట అటకెక్కి కూర్చొగా.విశాదమంతా గుండెలో ఒంపుకుని కన్నీళ్ళను కను రెప్పల మాటున దాచుకొని నివ్వురు గప్పిన నిప్పులా ఉన్న నీకు వందనాలు ఓ శ్రామిక జీవి.పొలాల నడుమ పురుగుబూషిల నడుమ కాలం గడిపేస్తూ కష్టపడి తాను పస్తులు వుంటు,మనకు అన్నం ముద్ద నోట్లోకి అందిస్తున్న నీకు వందనాలు ఓ శ్రామిక జీవి.ప్రకృతి వైపరీత్యమై కాటేసినా మట్టినే నమ్ముకుని.తొలకరి జల్లుకై ఎదురుచూసే ధైర్యానికి నీకు వందనాలు ఓ శ్రామిక జీవి.రైతే రాజుగా, రాజసంగా నిలవాలి అలాంటి పరిస్థితులు మన కళ్ళముందే కదలాడాలి అని కోరుకుంటు.మంజుల పత్తిపాటి. మంజుల పత్తిపాటి (కవయిత్రి).మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్. యాదాద్రి భువనగిరి జిల్లా.

## వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చౌల్లపల్లి ప్రతాప్ రెడ్డి

**తొలి అక్షరం/షాద్ నగర్, మే 23:** షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండల పరిధిలోని చేగూరు గ్రామంలో వినాయక గార్డెన్‌లో చేగూరు గ్రామానికి చెందిన తుగ్గడం రామసామి కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌల్లపల్లి ప్రతాప్ రెడ్డి, కొత్తూర్ మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్ మరియు మంకల శ్రీశైలం, నేరటి రవి, బండి రమేష్ , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్ చారి, మీడియా ప్రతినిధులు బాలు, జనార్దన్, నూర్, రవి, వీరేందర్ గౌడ్, భాస్కర్ గౌడ్ పబ్బే రవి, రాఘవేందర్ గౌడ్, గ్రామ యువకులు పాల్గొన్నారు.



## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందించడమే లక్ష్యం..

- ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి
- ఎమ్మెల్యే మట్టా రాగమయితో కలిసి సత్తుపల్లి, వేంసూరు మండలాల్లో లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేత





**తొలి అక్షరం/సత్తుపల్లి, మే 23 :** అర్హులైన పేద వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయితో కలిసి శుక్రవారం సత్తుపల్లి లోని రాణి ఫంక్షన్ హాల్ లో, వేంసూరు లోని ఉన్నత పాఠశాలలో ఆవరణలో.. అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. సత్తుపల్లి పట్టణం లో 369 మందికి మరియు సత్తుపల్లి మండలం లోని అన్ని గ్రామాల వారీగా మొత్తం 581 మందికి, వేంసూరు మండలంలో 618 మందికి పేద కుటుంబ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ..గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలను పట్టించుకోలేదని అన్నారు. పదేళ్ళ పదవీకాలంలో కాలయాపన చేసిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ వచ్చాక.. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపును పేదలు ఒక పండుగలా చేసుకోగలుగుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో పలువురు అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాత్కాలిక మట్టి రోడ్డును పటిష్ఠం చేయాలి



**తొలి అక్షరం/కాళేశ్వరం, మే 23:** తాత్కాలిక మట్టి రోడ్డును ప మీకు ఒక తాత్కాలిక రోడ్డు మార్గాన్ని పటిష్టం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.సరస్వతి పుష్కరాలలో భాగంగా శుక్రవారం కాళేశ్వరంలోని గోదావరి నది ఒడ్డున ప్రధాన ఘాట్ నుండి సరస్వతి ఘాట్ వరకు ఏర్పాటు చేసిన తాత్కాలిక మట్టి రోడ్డు ను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ మోహన్ నాయక్ తో కలిసి పరిశీలించారు. సరస్వతి పుష్కరాలకి రోజు రోజుకు భక్తుల రద్దీ పెరుగుతున్న దృష్ట్యా వాహనాల రద్దీ పెరుగుతుందని, రవాణా చేసేందుకు అనువుగా తాత్కాలిక మట్టి రోడ్డును పటిష్ఠం చేయాలని తెలిపారు. అనంతరం టెంట్ సిటీని పరిశీలించి బురద, మట్టి లేకుండా స్టోన్ డస్ట్ వేసి టెంట్ లను పునరుద్ధరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈఈ రమేష్, పంచాయతీ రాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, డిఈలు అవినాష్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.తాత్కాలిక మట్టి రోడ్డును ప మీకు ఒక తాత్కాలిక రోడ్డు మార్గాన్ని పటిష్టం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.సరస్వతి పుష్కరాలలో భాగంగా శుక్రవారం కాళేశ్వరంలోని గోదావరి నది ఒడ్డున ప్రధాన ఘాట్ నుండి సరస్వతి ఘాట్ వరకు ఏర్పాటు చేసిన తాత్కాలిక మట్టి రోడ్డు ను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ మోహన్ నాయక్ తో కలిసి పరిశీలించారు. సరస్వతి పుష్కరాలకి రోజు రోజుకు భక్తుల రద్దీ పెరుగుతున్న దృష్ట్యా వాహనాల రద్దీ పెరుగుతుందని, రవాణా చేసేందుకు అనువుగా తాత్కాలిక మట్టి రోడ్డును పటిష్ఠం చేయాలని తెలిపారు. అనంతరం టెంట్ సిటీని పరిశీలించి బురద, మట్టి లేకుండా స్టోన్ డస్ట్ వేసి టెంట్ లను పునరుద్ధరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈఈ రమేష్, పంచాయతీ రాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, డిఈలు అవినాష్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ప్రజావాణి"ని సందర్శించిన ట్రైనీ ఐ.ఏ.ఎస్. అధికారులు

- చిన్నారెడ్డి , దివ్యతో భేటీ




**తొలి అక్షరం/వనపర్తి:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో శు క్రవారం జరిగిన సీఎం ప్రజావాణి ని శిక్షణ పొందుతున్న తెలంగాణ రాష్ట్ర క్యాడర్ ఐఏఎస్ అధికారుల బృందం సందర్శించింది.సీఎం ప్రజావాణి అమలు జరుగుతున్న తీరును వారు క్షుణ్ణంగా పరిశీలించారు. పలు అంశాలపై సీఎం ప్రజావాణికి వస్తున్న ప్రజలు అందజేసే వినతి పత్రాల దరఖాస్తులను హెల్ప్ డెస్క్ సిబ్బంది సహకారాన్ని ఇవ్వడం, డెస్క్ అధికారులు వాటిని స్వీకరించి ఆన్లైన్లో సంబంధిత శాఖలకు పంపించే విధానాన్ని, ప్రజావాణి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి వారితో జరుపుతున్న సమన్వయ తీరును శిక్షణ పొందుతున్న ఐ.ఏ.ఎస్. అధికారులు పరిశీలించారు. అత్యవసర వైద్య సేవలు అందించే విభాగాన్ని కూడా వారు పరిశీలించారు.ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న ఐఏఎస్ అధికారులు సీఎం ప్రజావాణి ఇన్చార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి తో, స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ తో భేటీ అయ్యారు. సీఎం ప్రజావాణి గురించి వారు అడిగి తెలుసుకున్నారు.ప్రజల సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రజావాణి, ప్రవాసి ప్రజావాణి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని చిన్నారెడ్డి వారికి తెలిపారు. సీఎం ప్రజావాణిలో సమస్యల పరిష్కారం ప్రస్తుతం 68 శాతం ఉందని, రానున్న రోజుల్లో 70 శాతానికి మించి అత్యుత్తమ ఫలితాలు ఉంటాయని చిన్నారెడ్డి పేర్కొన్నారు. ప్రజల నుంచి పిటిషన్స్ తీసుకుని సమస్యలు విని సంబంధిత శాఖల అధికారులకు ఫోన్ చేసి, పిటిషన్స్ పై ఎండార్స్ మెంట్ చేసి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు చిన్నారెడ్డి వారికి వివరించారు.సీఎం ప్రజావాణి అమలు తీరు తమకు ఎంతో స్ఫూర్తిని కలిగించిందని, భవిష్యత్తులో ప్రజా సమస్యల పరిష్కారంలో తమకు ఇక్కడి అనుభవాలు చాలా ఉపయోగపడతాయని ట్రైనీ ఐఏఎస్ అధికారులు ప్రణయ్ కుమార్, సాలోని చాబ్ర పేర్కొన్నారు.




# కేన్స్ ఫెస్టివల్‌లో ఐశ్వర్య ప్రత్యేకం

**• డ్రెస్‌పై భగవద్గీత శ్లోకంతో ఆకట్టుకున్న అందాలరాశి**

కేన్స్ ఫిలం ఫెస్టివల్‌లో అందాల రాశి ఐశ్వర్యారాయ్ తన ప్రత్యేకతను చాటుకుంటోంది. 22వ సారి కేన్స్ వేడుకలకు హాజరయ్యారు ఐశ్వర్యారాయ్... మొదటిరోజు హాఫ్ వైట్ శారీలో భారతీయత ఉట్టిపడేలా రాయల్ లుక్‌లో కనిపించింది. రెండో రోజూ తన ప్రత్యేకతను చాటుకున్నారు. మోడ్రన్ దుస్తులు ధరించినప్పటికీ భారతీయ సంస్కృతి సంప్రదాయలకు విలువనిచ్చారు. తన డ్రెస్‌పై భగవద్గీత శ్లోకంతో అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ ఫొటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ప్రముఖ డిజైనర్ గౌరవ్ గుప్తా ఈ విషయాన్ని వెల్లడిస్తూ ఫొటోలు షేర్ చేశారు. 'ఐశ్వర్య ధరించిన డ్రెస్‌కు ఒక ప్రత్యేకత ఉంది. ఆ బనారసీ కేప్‌పై 'భగవద్గీతలోని 'కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన' అనే శ్లోకాన్ని చేతితో సంస్కృతంలో ఎంబ్రాయిడరీ చేశారు' అని తెలిపారు. దీంతో ఈరోజు ఐశ్వర్య ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను, భగవంతుడు అందించిన అమూల్య సంపద భగవద్గీత గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పారు. ఐశ్వర్య రెండోరోజు లుక్‌పై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. అలాగే భగవద్గీతకు ఇటీవల యునెస్కో (జఔఇఃూఅక్ష) మెమోరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్‌లో చోటు లభించిన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని ఐశ్వర్య ప్రపంచానికి చాటిచెప్పడం కోసం ఈ డ్రెస్ ధరించి ఉంటారని అభిప్రాయపడుతున్నారు. తొలిరోజు కూడా ఈ కేన్స్ క్వీన్ తన లుక్‌తో అందరి దృష్టిని ఆకర్షించారు. కొన్నేళ్లుగా కేన్స్‌లో మెరుస్తున్న ఈ భామ ఈసారి భారతీయత ఉట్టిపడేలా.. చీరకట్టుతో నుదుటిన సిందూరం పెట్టుకొని సినీప్రియుల దృష్టిని ఆకట్టుకున్నారు.

# సంధ్య థియేటర్ ఘటన: సీపీ సీవీ ఆనంద్‌కు ఎన్‌హెచ్ఆర్‌సి మరోసారి నోటీసులు

డిసెంబర్ 4, 2024న హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్ వద్ద 'పుష్ప 2' సినిమా ప్రీమియర్ షో సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనకు సంబంధించి జాతీయ మానవ హక్కుల కమిషన్ (NHRC) హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్‌కు మరోసారి నోటీసులు జారీ చేసింది. ఈ ఘటనపై ఆరు వారాల్లో సమగ్ర నివేదిక సమర్పించాలని NHRC ఆదేశించింది. **అసలేం జరిగింది?** గత ఏడాది డిసెంబర్ 4న ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్‌లో 'పుష్ప 2' సినిమా ప్రీమియర్ షోను చూసేందుకు భారీ సంఖ్యలో అభిమానులు తరలివచ్చారు. ఇదే సమయంలో సినిమా హీరో అల్లు అర్జున్ థియేటర్ వద్దకు రావడంతో అభిమానులు ఒక్కసారిగా ఎగబడ్డారు. దీనితో అక్కడ తొక్కిసలాట జరిగి, పరిస్థితి అదుపుతప్పింది. ఈ తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మరణించగా, ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడి కోమాలోకి వెళ్ళాడు. సుమారు 4 నెలల 25 రోజుల పాటు చికిత్స పొందిన శ్రీతేజ్ ఇటీవల డిశ్చార్జ్ అయ్యాడు, అయినప్పటికీ అతని ఆరోగ్యం పూర్తిగా కుదుటపడలేదు. **ఎన్‌హెచ్ఆర్‌సి చర్యలు:** ఈ ఘటనపై అడ్వకేట్ రామారావు ఇమ్మనేని NHRCకి ఫిర్యాదు చేశారు. చిక్కడపల్లి పోలీసులు లాఠీఛార్జ్ చేయడం, తగిన భద్రతా ఏర్పాట్లు చేయకపోవడం వల్లే ఈ తొక్కిసలాట జరిగిందని, ఇది రేవతి మరణానికి, ఆమె కుమారుడి గాయాలకు దారితీసిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో పోలీసులు సమర్పించిన నివేదికలో సరైన వివరాలు లేవని NHRC ఆగ్రహం వ్యక్తం చేసింది. అసలు పోలీసులు లాఠీఛార్జికి ఎందుకు దిగాల్సి వచ్చిందో, థియేటర్‌కు సమీపంలో డీజేలు, ఇంత హంగామా జరుగుతున్నా పోలీసులు ఏం చేశారో వివరణ ఇవ్వాలని కమిషన్ కోరింది. అలాగే, ప్రత్యేక షోకు అనుమతి ఇవ్వనప్పుడు అల్లు అర్జున్ థియేటర్‌కు ఎలా వచ్చారని కూడా ప్రశ్నించింది. ఈ నోటీసులతో ఈ ఘటనపై దర్యాప్తు మళ్ళీ వేగవంతం అయ్యే అవకాశం ఉంది. తొక్కిసలాట కేసులో పోలీసులు, అలాగే సంబంధిత వ్యక్తులు మరోసారి విచారణను ఎదుర్కోవాల్సి రావచ్చని తెలుస్తోంది.



# రాజమౌళితో మహేశ్ మూవీ

**• తదుపరి ఎవరంటూ అప్పడే ఊహాగానాలు**



'సూపర్ స్టార్' మహేష్ బాబు ప్రస్తుతం ఎస్ఎస్ రాజామౌళి దర్శకత్వంలో ఎస్ఎస్ఎంబీ 29 చేస్తున్న సంగతి తెలిసిందే. హాలీవుడ్ రేంజ్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ ఇటీవలే మొదలైంది. కొన్ని కీలక షెడ్యూల్స్ పూర్తి చేశాడు జక్కన్న. కానీ ఈ సినిమా ఎప్పుడు కంప్లీట్ అవుతుంది, అసలు షూటింగ్ ఎంతవరకు వచ్చిందనే విషయంలో అఫీషియల్ కన్ఫర్మేషన్ లేదు. కానీ మహేష్ నెక్ట్స్ ప్రాజెక్ట్ ఎస్-ఎస్ఎంబీ 30 ఎవరితో చేయబోతున్నాడనే చర్చ మాత్రం జరుగుతోంది. ఎస్ఎస్ఎంబీ 29 రిలీజ్ అయ్యాక మహేష్ బాబుకి హాలీవుడ్ రేంజ్ స్టార్ డమ్ రావడం పక్కా. కాబట్టి నెక్ట్స్ ప్రాజెక్ట్‌ను అంత ఈజీగా తీసుకునే ఛాన్స్ ఉండదు. ఖచ్చితంగా ఎస్ఎస్ఎంబీ 30 అంతకుమించి అనేలా ప్లాన్ చేయడం గ్యారెంటీ. మరి ఆఫ్టర్ ఎస్ఎస్ఎంబీ 29ని, మహేష్ బాబుని హ్యాండిల్ చేసే దర్శకుడు ఎవరంటే.. ఇద్దరు పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. లేటెస్ట్ ట్రెండ్ ప్రకారం.. ఇద్దరిలో ఎవరో ఒకరు ఫైనల్ అయ్యేలా కనిపిస్తున్నారు. పుష్ప సినిమాతో పాన్ ఇండియా బాక్సాఫీస్‌ను షేక్ చేసి, రాజమౌళి రికార్డ్ బ్రేక్ చేసిన సుకుమార్ మరోసారి మహేష్‌తో వర్క్ చేసే ఛాన్స్ ఉందని అంటున్నారు. వన్ నేనొక్కడినే సినిమాతో మహేష్ బాబుకి హిట్ ఇవ్వలేకపోయిన సుకుమార్.. ఈసారి ఆ ఛాన్స్‌ను వదులుకునేలా లేదు. కాబట్టి.. రాజమౌళి సినిమా తర్వాత సుకుమార్ సినిమా ఉండే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇక సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగ, మహేష్ బాబుతో సినిమా చేయడానికి ఎప్పటి నుంచో ప్రయత్నాల్లో ఉన్నాడు. ఆ మధ్య ఓ స్టోరీ లైన్ కూడా వినిపించినట్టుగా టాక్ వచ్చింది. ప్రస్తుతం ప్రభాస్‌తో స్పిరిట్ చేస్తున్న సందీప్.. ఆ తర్వాత రణబీర్ కపూర్‌తో యానిమల్ పార్క్ చేయనున్నాడు. కాబట్టి ఎస్-ఎస్ఎంబీ 30 సందీప్ చేసే ఛాన్స్ లేకపోలేదు. మొత్తంగా.. సుకుమార్, సందీప్ రెడ్డిలలో ఎవరో ఒకరు మహేష్ నెక్ట్స్ ప్రాజెక్ట్ టేకప్ చేసేలా ఉన్నారనే చెప్పాలి. ఈ ఇద్దరు డైరెక్టర్లు చేసిన చివరి సినిమాలు పాన్ ఇండియా లెవల్లో హిట్ కొట్టాయి. కాబట్టి ఎవరు చేసినా పర్లేదు అని మహేష్ ఫాన్స్ అంటున్నారు.



# డైరెక్టర్ బాబీకి చిరు కానుక

మెగాస్టార్ చిరంజీవి, డైరెక్టర్ బాబీకి ఉన్న అనుబంధం అందరికీ తెలిసిందే. చిరంజీవికి స్వయంగా ఫ్యాన్ అయిన బాబీ.. ఫ్యాన్ బాయ్ సినిమా అంటూ గతంలో చిరుతో వాల్తేరు వీరయ్య మూవీ తీసి మంచి హిట్ ఇచ్చాడు. అప్పటి నుంచి ఇద్దరి నడుమ మంచి సాన్నిహిత్యం కొనసాగుతోంది. త్వరలోనే చిరుతో మరో మూవీ తీసేందుకు కూడా రెడీ అవుతున్నాడు. ఈ క్రమంలోనే చిరంజీవి డైరెక్టర్ బాబీకి ఖరీదైన గిఫ్ట్ ఇచ్చాడు. తాజాగా ఆ ఫొటోలను పంచుకున్నాడు బాబీ. చిరంజీవి ఖరీదైన వాచ్ ను బాబీకి గిఫ్ట్ ఇచ్చాడు. దీనిపై బాబీ స్పెషల్ ట్వీట్ చేశాడు. 'చిరంజీవి గారి నుంచి నాకు మెగా సర్ ప్రైజ్ వచ్చింది. ఈ బహుబతికి అస్సలు వెలకట్టలేను. థాంక్యూ అన్నయ్య. ఈ గిఫ్ట్ ను ఎప్పటికీ గుర్తుంచుకుంటా' అంటూ రాసుకొచ్చాడు బాబీ. ఈ ట్వీట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. చిరంజీవి గతంలో చాలా మందికి ఇలాంటి గిఫ్ట్ లు ఇచ్చారు. ఇంటికి పిలిచి భోజనాలు పెట్టి వారిని ఎంకరేజ్ చేస్తుంటారు. ఇప్పుడు బాబీకి కూడా అలాంటి గిఫ్ట్ తో ఎంకరేజ్ చేశారని ఆయన ఫ్యాన్స్ అంటున్నారు.



# రాఘవేంద్రుడికి పుట్టినరోజు శుభాకాంక్షలు

**• నా గురూజీ అంటూ విషెస్ తెలిపిన అల్లు అర్జున్**

టాలీవుడ్ దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు పుట్టినరోజు సందర్భంగా సినీ ప్రముఖుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలో, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కూడా తన గురువుకు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. సోషల్ మీడియా వేదికగా అల్లు అర్జున్ ఒక పోస్ట్ చేస్తూ, 'నా గురుజీ రాఘవేంద్రరావు గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు! నా మొదటి దర్శకుడు. నన్ను సినిమాల్లోకి పరిచయం చేసిన వ్యక్తి. ఈ జీవితాంతం రుణపడి ఉంటానని అల్లు అర్జున్ పేర్కొన్నారు. ఈ పోస్ట్‌తో పాటు రాఘవేంద్రరావుతో కలిసి ఉన్న ఫోటోను కూడా అల్లు అర్జున్ పంచుకున్నారు. కాగా ఇందుకు సంబంధించిన పోస్ట్ వైరల్‌గా మారింది. అల్లు అర్జున్‌ను 2003లో విడుదలైన 'గంగోత్రి' సినిమాతో రాఘవేంద్రరావు తెలుగు తెరకు పరిచయం చేశారు. ఈ చిత్రం మంచి విజయం సాధించి, అల్లు అర్జున్ సినీ కెరీర్‌కు బలమైన పునాది వేసింది. తన తొలి చిత్రాన్ని తెరకెక్కించి, తనను హీరోగా నిలబెట్టినందుకు రాఘవేంద్రరావుపై అల్లు అర్జున్ ఎప్పుడూ గౌరవాన్ని, కృతజ్ఞతను వ్యక్తం చేస్తుంటారు. ఈ పుట్టినరోజు శుభాకాంక్షలు మరోసారి వారి మధ్య ఉన్న గురు-శిష్య బంధాన్ని స్పష్టం చేశాయి.

# మళయాళీ ఫోటో గ్రాఫర్ రాధాకృష్ణన్ మృతి

ప్రముఖ ఫోటోగ్రాఫర్, మలయాళీ చిత్రం 'చార్లీ'లో నటుడిగా మెప్పించిన రాధాకృష్ణన్ చాక్యాత్ (53) గురువారం రాత్రి కన్నుమూశారు. ఆయన ఆకస్మిక మరణం మలయాళ సినీ పరిశ్రమలో తీవ్ర విషాదాన్ని నింపింది. ముంబైలో నివసిస్తున్న రాధాకృష్ణన్ చాక్యాత్, గత రాత్రి గుండెపోటుతో తుది శ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు, సన్నిహితులు తెలిపారు. ఆయన ఆకస్మిక మరణం ఫోటోగ్రఫీ, సినీ రంగాల్లో తీరని లోటును సృష్టించిందని సినీ ప్రముఖులు, అభిమానులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. దేశవ్యాప్తంగా టాప్ టెన్ ఫోటోగ్రాఫర్‌లలో ఒకరిగా పేరుగాంచిన ఆయన, అనేక ప్రముఖ బ్రాండ్‌లకు ఫోటో షూట్‌లు నిర్వహించారు. అలాగే దుల్కర్ సల్మాన్ కథానాయకుడిగా తెరకెక్కిన 'చార్లీ' చిత్రంలో 'డేవిడ్' పాత్రతో రాధాకృష్ణన్ చాక్యాత్ నటుడిగానూ ప్రేక్షకుల మన్ననలు పొందారు. ఫోటోగ్రఫీ, కెమెరా టెక్నిక్స్‌పై అనేక వర్క్‌షాప్‌లు, తరగతులు నిర్వహించి యువ ఫోటోగ్రాఫర్‌లకు స్ఫూర్తిగా నిలిచారు. అంతేకాకుండా, 'పిక్సెల్ విలేజ్' అనే యూట్యూబ్ ఛానెల్ ద్వారా ఫోటోగ్రఫీకి సంబంధించిన విలువైన సమాచారాన్ని పంచుకుంటూ లక్షలాది మంది సబ్‌స్క్రైబర్‌లను సంపాదించుకున్నారు. రాధాకృష్ణన్ చాక్యాత్ మరణ వార్తను ఆయన టీమ్ 'పిక్సెల్ విలేజ్' సంతాపం ప్రకటించింది. 'మా ప్రియమైన గురువు, స్నేహితుడు, ప్రేరణ అయిన రాధాకృష్ణన్ చాక్యాత్ మరణ వార్తను బాధాతప్త హృదయంతో తెలియజేస్తున్నాము. మా ఫోటోగ్రఫీ ప్రయాణంలో ఆయన ఒక మార్గదర్శి. ప్రపంచాన్ని లెన్స్ ద్వారా ఎలా చూడాలి, దాని ఆత్మను ఎలా బంధించాలో ఆయన మాకు నేర్పించారు. ఆయన కుటుంబానికి, స్నేహితులకు, ఆయన ఉనికితో ప్రభావితమైన ప్రతి ఒక్కరికీ మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము' అని 'పిక్సెల్ విలేజ్' ఒక ప్రకటనలో పేర్కొంది.

